TS-11-0036701

# నేటి వర్ష

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 14 బుధవారం, జనవరి 14, 2026 , పేజీలు - 12 వెల : 2/-





### మంచిమాట

అకారణంగా ఒక వ్యక్తి నీ మీద ప్రేమ చూపుతున్నాడంటే- అతను నిన్ను మోసం చేసి ఉంటాడు లేదా మోసం చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండి ఉంటాడు.

## కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే

# అవకాశం లేదు

- బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు...రాదు
- కెసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,జనవరి 13 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నా రంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, మిగతా2లో...



## ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

**సర్వాంగ సుందరంగా రూపు దిద్దుకున్న కొత్త ఆఫీస్**

**సేవాతీర్థ్‌లోకి త్వరలోనే మారనున్న మోడీ**

**న్యూఢిల్లీ, 13 :** ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు మిగతా2లో...



## గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

**పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా**


**వాల్మీకి-అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు**

**కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**

**కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

**కరీంనగర్,జనవరి 13 :** ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. మిగతా2లో...



## ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

**వేలల్లో ఉంటుందన్న వార్తలతో ఆందోళన**

**న్యూఢిల్లీ,జనవరి 13 :** ఇరాన్‌లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు ఆందోళన కలుగు తోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపో యినట్లు అధికారిక సమాచారం రాగా.. మిగతా2లో...

## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

- ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు




**న్యూఢిల్లీ,జనవరి 13 :** వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరో సారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవ హారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టం చేసింది. వీధి కుక్కల బెడదను నివారించేం దుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ మిగతా2లో...

## కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

**● రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు ● సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ ● మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క**



**హైదరాబాద్,జనవరి 13 :** 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచి వాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మిగతా2లో...




## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితా ప్రకటన

**మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు**

**26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం**

**నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు**

## రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

**70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,జనవరి 13 :** ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందని అన్నారు. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు పక్రియలో చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని స్పష్టం చేశారు. మిగతా2లో...

## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

- ● ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- ● భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత
- ● షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- ● మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**న్యూఢిల్లీ,జనవరి 13 :** ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమ న్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్ల ను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమై ందని పేర్కొ న్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చితత్వంతో అమలుచేశాం. 88 గంట ల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి. ఉగ్ర మిగతా2లో...

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

(మొదటి పేజీ తరువాయి)

కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు.

డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు.

శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్ల లో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభ మేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకు రావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

# ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

(మొదటి పేజీ తరువాయి)

శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడించారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా-పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'పాకిస్థాన్-చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. దీనిపై చైనా స్పందిస్తూ.. భారత్‌పై అక్కసు వెళ్లగక్కింది. ఆ ప్రాంతం తమ దేశంలో భాగమేనని, అక్కడ తాము చేపడుతున్న అభివృద్ధి పనులపై భారత్ అభ్యంతరం చెప్పడానికి అవకాశం లేదని పేర్కొంది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్ర్యం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడింది. దీని మీదుగానే చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

ఈ నిధులతో కరీంనగర్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, అమృత్ తదితర వివిధ కేంద్ర పథకాల ద్వారానే కరీంనగర్ అభివృద్ధి జరుగుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కరీంనగర్ ప్రజలు గమనిస్తున్నారని అందుకే ఈసారి కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగరేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని పార్టీల నేతలు బీజేపీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. టిక్కెట్ల కేటాయింపులో కాషాయ కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు ఆయన. అవినీతి ఆరోపణలు లేదా రౌడీషీట్లు ఉన్నవారిని పార్టీలోకి తీసుకోమని తేల్చిచెప్పారు. గతంలో కేసీఆర్ తన ఇష్టానుసారంగా కొడుకు, కూతురు, అల్లుడి కోసం కుటుంబ ఆస్తులు పంచినట్లే జిల్లాల ఏర్పాటు చేశారని ఆరోపించారు. అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మంచి జరుగు తుంటే కాంగ్రెస్‌కు ఎందుకు అక్కసు అని ప్రశ్నించిన బండి సంజయ్, గ్రామాల్లో ఆస్తులు నిర్మించడం తప్పా..? రైతులకు మేలు చేసే పథకం కాదా..? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా..? అంటూ నిలదీశారు. వీబీజీ రామ్ జీ పథకం కావాలా..? వద్దా..? కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

'వీబీ జీరామ్ జీ' పథకంతో ఉపాధి కూలీల ఆదాయం రెట్టింపు అవుతు ందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'ఈ పథకం ద్వారా ఏడాదికి 200 రోజుల ఉపాధి దొరుకు తుంది. పనుల విషయంలో కేంద్రం జోక్యం ఉండదు. ఈ పథకం కోసం గతంలో కంటే అదనంగా రూ.17 వేల కోట్లు వెచ్చిస్తున్నాం. తెలంగాణలో ఈ పథకం అమలుకు అదనంగా రూ.340 కోట్లు ఇవ్వబోతున్నాం. రైతులకు న్యాయం చేసేలా దీన్ని తీసుకొచ్చాం. వ్యవసాయ సీజన్‌లో ఈ పథకం పనులు జరగవు. దీంతో కూలీలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

# ఇరాన్ ఆందోళనల్లో భారీగా మరణాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్‌కు చెందిన వెబ్‌సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది. దేశవ్యాప్తంగా 31 ప్రావిన్సుల్లో 600లకుపైగా ప్రదేశాల్లో నిరసనలు కొనసాగినట్లు అమెరికా కేంద్రంగా నడిచే మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ పేర్కొంది. వందలాది మంది మృతి చెందగా, 10వేలకు పైగా నిరసనకారులను అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపింది. అయితే, ఈ భయంకరమైన హింసాత్మక ఘటనలు ఇలాగే కొనసాగితే చాలా కష్టమని.. ఇరాన్ పౌరుల న్యాయమైన డిమాండ్లను తప్పక వినాల్సిందేనని ఐరాస మానవ హక్కుల హైకమిషన్ పేర్కొంది. మరణాలు వందల సంఖ్యలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని ఆ సంస్థ అధికార ప్రతినిధి జెరెమీ లారెన్స్ పేర్కొన్నారు. అంతేకాదు.. అరెస్టైన వారిలో అనేక మందికి మరణశిక్ష పడవచ్చనే ఆందోళన వ్యక్తం చేశారు.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

(మొదటి పేజీ తరువాయి)

ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన

**హైదరాబాద్,జనవరి 13:**తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

# వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.
- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి
- మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు కూడా అమలు చేయాలి
- సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం






**చర్చ:వైరా :**వీబీ--జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి, పూర్తి స్థాయిలో అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంబోడెపూడి భవనంలో డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని కోరారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న పేదలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు లేక పట్టణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ సిపిఎం శ్రేణులు ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేసి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, కె. నరేంద్ర, తోట నాగేశ్వరావు, ఏర్పుల రాములు, బాదావత్ శ్రీనివాస్, బోయినపల్లి శ్రీనివాసరావు, మాంగంటి తిరుమలరావు, తూము సుధాకర్, వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి


- సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



**చర్చ:వైరా :**వైరా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాలు చేర్పులు, మార్పులపై మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు కొంగర సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించారు. అందులో 5, 6, 9 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు ప్రజలకు దూరంగా ఉండేలా ప్రతిపాదించబడినట్లు గుర్తించి, అలా చేస్తే ఓటర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి 5, 6, వార్డుల పరిధిలో సుందరయ్య నగర్, ఇందిరమ్మ కాలనీ, రాజశేఖర్ నగర్ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా అక్కడే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సీపీఎం ప్రతిపాదనలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ గురులింగం మాట్లాడుతూ 5, 6 వార్డుల పోలింగ్ కేంద్రాల విషయాన్ని ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించి, పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ పదవికంటే పెద్దది తొలి చరిత్ర

- రాజకీయ మహా యుద్ధం
- నూతన మున్సిపాలిటీ
- తొలి సంతకం ఎవరిది
- ప్రజల్లో ఉత్కంఠ పార్టీలో కలకలం
- చరిత్ర తిరగరాసేది ఎవరు
- వర్గపోరు రెబల్స్ తో గుబులు







**చర్చ, సత్తుపల్లి:**కొన్ని ఎన్నికలు గెలుపు, ఓటముల వరకే పరిమితమవుతాయి. కానీ కొన్ని ఎన్నికలు చరిత్రగా మారుతాయి. అలాంటి చారిత్రక మలుపు వద్ద నిలిచింది నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ. తొలిసారిగా మున్సిపాలిటీగా అవతరించిన అనంతరం జరగబోయే ఈ ఎన్నికలు, సాధారణ రాజకీయ పోరాటంగా కాకుండా, తరతరాల పాటు గుర్తుండిపోయే తొలి అధ్యాయానికి నాంది పలికే స్థాయికి చేరాయి. ఈ ఎన్నికల్లో గెలిచేది ఎవరో కంటే, మొదటిగా గెలిచేది ఎవరు అన్నదే చరిత్రలో నిలిచిపోనుంది. తొలి చైర్మన్ పేరు రేపటి రాజకీయ చరిత్రలో శాశ్వతంగా లిఖించబడుతుంది. తరువాతి పాలకులు ఎవరైనా కావచ్చు, కానీ తొలి చైర్మన్ మాత్రం కాలాన్ని దాటి గుర్తుండిపోతారు. అందుకే ఈ ఎన్నికలు పదవుల కోసం కాదు, చరిత్ర కోసం సాగుతున్న రాజకీయ పోరుగా మారాయి. 20 వార్డులు, 18,866 మంది ఓటర్లు కలిగిన కల్లూరు మున్సిపాలిటీ, సామాజికంగా కూడా విభిన్నత కలిగిన పట్టణంగా ఉంది. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఓసీలు అన్నీ సమతూకంగా ఉన్న ఈ రాజకీయ వాతావరణంలో ఒక్క వర్గాన్ని కూడా నిర్లక్ష్యం చేసే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో చైర్మన్ పదవి రిజర్వేషన్ అంశం పార్టీల్లోనే కాదు, ఆశావాహుల్లోనూ తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తోంది. రిజర్వేషన్ ఏ వర్గానికి దక్కుతుందన్న దానిపైనే రాజకీయ వ్యూహాలు, అభ్యర్థుల ఎంపికలు ఆధారపడి ఉన్నాయి. కొత్తగా రూపొందిన వార్డులు కల్లూరుకు కొత్త రాజకీయ వాస్తవాన్ని తెచ్చిపెట్టాయి. పట్టణ కేంద్రంలోని కాలనీలు ఒక వైపు ఉంటే, తండాలు, బంజర ప్రాంతాలు మరో వైపు ఉన్నాయి. ఈ మూడు భిన్న ప్రాంతాల సమ్మేళనం వల్ల ప్రతి వార్డు కీలకంగా మారింది. ఇక్కడ ఆధిపత్య రాజకీయానికి అవకాశం లేకుండా, ప్రతి ఓటరు నిర్ణయాత్మక పాత్ర పోషించే పరిస్థితి నెలకొంది. పాత రాజకీయ అంచనాలు ఈ కొత్త మ్యాప్ ముందు పనిచేయని పరిస్థితి కనిపిస్తోంది. మేజర్ గ్రామపంచాయ తీగా ఉన్నప్పుడే కల్లూరులో కోట్ల రూపా యల అభివృద్ధి పనులు జరిగాయి. ఇప్పుడు మున్సిపాలిటీగా మారడంతో నిధుల ప్రవాహం మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, వీధి దీపాల పేరుతో వచ్చే ఐదేళ్లలో కోట్ల రూపాయల వ్యయం జరిగే పరిస్థితి ఉంది. ఇదే కారణంగా మున్సిపల్ చైర్మన్ పదవి రాజకీయ పార్టీలకు అత్యంత కీలకంగా మారింది. ఈ పదవి అభివృద్ధికి దారి చూపుతుందా లేక రాజకీయ పెట్టుబడులకు కేంద్రంగా మారుతుందా అన్న ప్రశ్న ప్రజల్లో చర్చకు వస్తోంది. ఈ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పరువు ప్రతిష్టల సమరంగా మారాయి. పంచాయతీ ఎన్నికల్లో ఎదురైన ఎదురుదెబ్బను మరిచిపోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలో ఆధిపత్యం సాధించడమే లక్ష్యంగా కసరత్తు చేస్తోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ పంచాయతీ విజయాలతో జోష్‌లో ఉండి, మున్సిపాలిటీలపై పట్టు సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఇరు పార్టీలకు గెలుపు రాజకీయంగా కీలకంగా మారింది. అయితే పార్టీలకంటే ఎక్కువగా ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించే అంశం వర్గపోరు, రెబల్స్ వ్యవహారం. టికెట్లు దక్కని ఆశావాహులు తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలో దిగితే, ఫలితాల గణితం తారుమారు అయ్యే ప్రమాదం ఉంది. తనకు టికెట్ రాకపోతే ప్రత్యర్థికైనా సహకారం అందించే విధంగా పనిచేయటానికి కూడా వెనకాడని పరిస్థితులు కూడా ఉన్నాయి. పార్టీల క్రమశిక్షణ ఈ ఎన్నికల్లో ఎంతవరకు పనిచేస్తుందన్నది కీలకంగా మారింది. తొలి కౌన్సిలర్ ఎవరు తొలి చైర్మన్ ఎవరు? తొలి పాలకవర్గం ఎవరిదిఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలే రేపటి కల్లూరు రాజకీయ చరిత్రకు పునాది అవుతాయి. ఎన్ని ఎన్నికలు వచ్చినా, ఎన్ని పాలకవర్గాలు మారినా, కల్లూరు తొలి చైర్మన్ పేరు మాత్రం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది.

మొత్తానికి కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికలు సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు కావు. ఇవి ప్రజాస్వామ్యానికి ఒక పరీక్ష. డబ్బు, బలాబలాలు గెలుస్తాయా లేక ప్రజల ఆలోచన, ఆశయాలు గెలుస్తాయా అన్నది ఈ ఎన్నికలే తేల్చనున్నాయి. కల్లూరు తొలి చరిత్ర ఎవరి ఖాతాలో పడనుంది? అన్న ఉత్కంఠతో ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**చర్చ బెల్లంపల్లి :**బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కళ్యాణ్ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి , బెల్లంపల్లి తాసిల్దార్ ఎల్ కృష్ణ తో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అందులో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు నిజమైన వరమని అన్నారు. ఆడపిల్ల పెళ్లి భారం తల్లిదండ్రులపై పడకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అత్యంత బాధ్యతతో అమలు చేస్తోందని పేర్కొన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో వేమనపల్లి మండలంలో 26 మందికి 26,03,016,బెల్లంపల్లి మండలంలో 17 మందికి 17,01,972,బెల్లంపల్లి పట్టణంలో 12,01,392,కాసిపేట మండలంలో 56 మందికి 54,06,264 మొత్తంగా ?1,09,12,644 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ఒక కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారుల కుటుంబాలకు కొంతైనా భరోసా కలిగిస్తుందని, ఆడబిడ్డల జీవితానికి మంచి ఆరంభంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజల వరకు చేరాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఇందుకు సహకరిస్తున్న అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ఉచిత శిక్షణను అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ కే వెంకట రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుండి 35 సం.లు కలిగిన యువతీ యువకులు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. సర్వేయర్, కనస్ట్రక్షన్, ఎలక్ట్రిషన్, ప్లంబర్ జనరల్, పెయింటర్, డెకరేటర్ వంటి వాటిపై 90 రోజుల పాటు శిక్షణను అందించి నూటికి నూరు శాతం ఉపాధి కల్పిస్తామన్నారు. సర్వేయర్కు ఇంటర్ పాస్, ఐటిఐ పాసై ఉండాలని, కనస్ట్రక్షన్, ఎలక్ట్రిషన్కు పదో తరగతి ఆ పైన, మిగతా వాటికి 7వ తరగతి ఆ పై చదువులున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణా కాలంలో ఉచిత యూనిఫాం, షూ, హెల్మెట్, స్టేషనరీ ఇస్తారని, శిక్షణ అనంతరం న్యాక్ సర్టిఫికెట్ ఇస్తారని, ఉచిత భోజనంతో పాటు హాస్టర్ సదుపాయం ఉంటుందని చెప్పారు. అదే విధంగా గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేసుకునేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్స్, కంప్యూటర్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, పూర్తి వివరాల కోసం యూత్ ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం రోడ్, సుదిమళ్ల, ఇల్లెందు, 9849248650, 98074674319 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 19 తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మైనార్టీ బాలికల పాఠశాలపై తప్పుడు ప్రచారం తగదు

- మా పిల్లలకి ఫుడ్ పాయిజన్ కాలేదు
- విద్యార్థుల తల్లిదండ్రుల స్పష్టీకరణ




**చర్చ బెల్లంపల్లి :**బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేయడం తగదని విద్యార్థుల తల్లిదండ్రులు స్పష్టం చేశారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తల్లితండ్రులు మాట్లాడారు. ఈ నెల 1వ తేదీన పాఠశాల యాజమాన్యం ముందస్తుగా తల్లిదండ్రుల అనుమతి తీసుకున్న తర్వాతనే విద్యార్థులను పక్కనే నిర్వహించిన ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్లారని వారు తెలిపారు. ఇందుకోసం ఒక్కో విద్యార్థికి తామే రూ. 150 చొప్పున ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ఎగ్జిబిషన్‌కు వెళ్లిన సందర్భంగా విద్యార్థులకు ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, ఫుడ్ పాయిజన్ జరిగినట్లు కొందరు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని తల్లిదండ్రులు స్పష్టంచేశారు. బెల్లంపల్లి పట్టణంలో అన్ని సౌకర్యాలతో కూడిన భవనంలో ఈ పాఠశాల కొనసాగుతోందని, ఇక్కడ విద్యార్థులకు మంచి విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. తమ పిల్లలకు పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేవని పేర్కొన్నారు. ఇంత మంచి పేరున్న పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో విద్యార్థులతల్లిదండ్రులు కె. మాధవి, పి. స్రవంతి, మైమున్నా తస్లిమ్, ఎండి. మహమ్మద్, ఎండి. గౌస్, హామీమ్, పి.కే. లక్ష్మణ్ షహీన్, షబానా, తబస్సు, షమీం, శారద తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో సెంటర్ లైటింగ్ ని ప్రారంభించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు..



**చర్చ:వైరా :**వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ని సోమవారం రాత్రి ప్రారంభించారు. గ్రామంలో ఎన్నో రోజులుగా స్థానిక సెంటర్లో సరియైన లైటింగ్ లేక గ్రామస్తులు మరియు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు ఇది గమనించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్ ఉన్నత అధికారులతో నాయకులతో చర్చించి గ్రామంలో సెంటర్ లైటింగ్ ని ఏర్పాటు చేపించారు. అనంతరం స్థానిక సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి సెంట్రల్ లైటింగ్ ప్రారంభించారు. ముందు ముందు రోజుల్లో గ్రామం అభివృద్ధి చెందేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుష్పవతి, మోరంపూడి మధు, పరుచూరి రామారావు, మోరంపూడి బాబు, దరిపల్లి నారాయణ, కాటమ్మ, నారపోగు వెంకటి, అయినాల కనక రత్నం మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

# ప్రతిభగల క్రీడాకారులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం





**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** పేద మధ్యతరగతి గ్రామీణ స్థాయి క్రీడాకారులకు క్రీడా మైదానాలు ఏర్పాటు చేయకుండా, ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి అన్నారు. స్థానిక కోతిరాంపూర్ లో డివైఎఫ్ఐ కమిటీ క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో ప్రతిభగల క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించి వారికి వసతిగృహాలు ఏర్పాటు చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడేలా ప్రభుత్వం ప్రోత్సహించాలని అన్నారు. క్రీడలలో ధనిక, ఉన్నత స్థాయి వర్గాల పిల్లలు మాత్రమే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నారని, కానీ ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి జాతీయ స్థాయిలో క్రీడలు ఆడేలా ప్రభుత్వము దృష్టి పెట్టకపోవడం వల్ల మధ్యతరగతి క్రీడాకారులు క్రీడలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము ఇప్పటికైనా క్రీడా బడ్జెట్ కేటాయించి, ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి జాతీయస్థాయిలో ఆడే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. గత ప్రభుత్వము పేరుకు క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి నిధులను పక్కదారి పట్టించారని అన్నారు. క్రీడాకారులను కేవలం అధికారం కోసమే ఉపయోగించుకుంటున్నారు తప్ప వారి ప్రతిభను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా క్రీడా బడ్జెట్ కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం, జనవరి 14, 2026 | నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక | 4

## శాంతియుతంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలి

● హైకోర్టు తీర్పును పాటించాలి కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి




చర్చ: ప్రతినిధి కుక్కునూరు జనవరి 13 :కుక్కునూరు మండల ప్రజలు సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు జూదం పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిషేధించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును అందరు పాటించాలని కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి ప్రకటించారు.
ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు శాంతియుతంగా సంప్రదాయబద్ధంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఇప్పటివరకు నిర్వహించే 46 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేశామని ఎస్ఐ తెలియపరిచారు.
పొరుగు రాష్ట్రాల నుంచి మద్యమును తీసుకొచ్చిన వారిపై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలి

● మన వంతు ఆర్థిక చేయూతను అందించాలి: ఏనుగు హనుమంతరావు



చర్చ:వైరా :ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడి మన వంతు ఆర్థిక చేయూత అందించాలని డాక్యుమెంట్ కన్సల్టెన్సీ నిర్వాకుడు ఏనుగు హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతోమంది వివిధ కారణాల ద్వారా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని చదువుకునే నాలెడ్జ్ ఉండి ఆర్థిక స్థోమత లేక ఎంతో మంది విద్యార్థులు వెనకబడుతున్నారని అలాంటి వారికి మన వంతు చేతనైనంత ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలబడితే వారి భవిష్యత్తు మంచిగా ఉంటుందని ఆయన అన్నారు, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని డాక్యుమెంట్ రైటర్ ఏనుగు హనుమంతరావు తెలిపారు

## దుమ్ముగూడెం, పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ తుకారం రాథోడ్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తూకారామ్ రాథోడ్ జిల్లాలోని దుమ్ముగూడెం మరియు పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. వైద్య సిబ్బంది యొక్క వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. హాజరు పట్టికను పరిశీలించడం జరిగినది. ప్రతి ఒక్క వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమయపాలన పాటించాలని మరియు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించడం జరిగినది. రికార్డులను పరిశీలించడం జరిగినది. అదేవిధంగా రక్తపరీక్ష కేంద్రాలను, ఆపరేషన్ థియేటర్లను కూడా సందర్శించి థియేటర్ నందు అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని, మరియు ల్యాబ్ లలో కూడా సరైన నివేదికలు రోగులకు అందించాలని సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మరియు పర్ణశాల, దుమ్ముగూడెం వైద్యాధికారులు సూపర్వైజర్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కండక్టర్ నుంచి డిపో మేనేజర్ స్థాయికి సత్తుపల్లి డీఎంకు అభినందన




చర్చ, సత్తుపల్లి:భద్రాచలం ఆర్టీసీలో కండక్టర్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించి ప్రస్తుతం సత్తుపల్లి డిపో మేనేజర్ గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణను మంగళవారం సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం (ట్రస్మా) అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, భద్రాది, ఖమ్మం జిల్లాల ఏరిస్ కంపెనీ ప్రతినిధి గుండా నరసింహారావు లు అభినందించారు.
ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాని సాధనకు కృషి చేస్తే అది తప్పనిసరిగా నెరవేరుతుందని నిరూపించారు సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ. ఈనెల 1వ తేదీనసత్తుపల్లి డిపో మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ ఓ సామాన్య కుటుంబంలో జన్మించారు.
చిన్ననాటి నుంచి కష్టజీవి అయిన లక్ష్మీనారాయణ ఉద్యోగ నేపథ్యం భద్రాచలం డిపోలో ఆర్టీసీలో కండక్టర్ గా ప్రారంభమైంది. ఆ తర్వాత అంచలంచలుగా పదోన్నతి పొంది భూపాలపల్లి, సూర్యాపేట లో ఆర్టీసీ డిఎం గా పని చేశారు. తన హయంలో అత్యధిక ఆదాయం సాధించిన డిపోగా 3 సార్లు ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ల నుంచి అవార్డులు అందుకున్నారు. ఇదంతా సిబ్బంది కృషితోనే సాధ్యమైందని లక్ష్మీనారాయణ అన్నారు. లక్ష్మీనారాయణ సారథ్యంలో సత్తుపల్లి డిపో కూడా ప్రగతి రథచక్రాలపై నడవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందాలని ఈ సందర్భంగా తనను కలిసినవారు అకాంక్షించారు.

## శరీరం కాలిపోయి చికిత్స పొందుతున్న బాలికకు వైరా లయన్స్ క్లబ్ 10,000 ఆర్థిక సాయం




చర్చ: వైరా :వైరాలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మునగాల సింహాద్రి సరోజినీ దంపతుల మూడేళ్ల కుమార్తె దురదృష్టవశాత్తు వేడివేడి పప్పు గిన్నె లోని పప్పు మీద పడటంతో శరీరం కాలిపోయింది.. ప్రస్తుతం హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ కుటుంబానికి చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ స్పందించారు.. వైరాలోని శిరిడి సాయి మందిరంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల నగదు సహాయాన్ని బాధిత కుటుంబ బంధువుడుమునగాల పుల్లయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని దుర్గాప్రసాద్ సాయిబాబా మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలా అమలు చేస్తున్నాం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- మేడారంలో మరో 200 సంవత్సరాలు నిలిచేలా రాతి నిర్మాణాలతో అభివృద్ధి పనులు
- అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లలా భావిస్తూ ప్రజా ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార–పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌లతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.
ఈ సందర్భంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.1 కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మున్సిపల్ మార్కెట్ భవనం, పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నగరాభివృద్ధి నిధుల ద్వారా రూ.7 కోట్ల వ్యయంతో మంజూరైన అశ్వారావుపేట మున్సిపాలిటీ కార్యాలయ భవన నిర్మాణానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం దమ్మపేట గ్రామంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను మంత్రి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ నెల 28, 29, 30, 31 తేదీలలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఇది ఆదివాసీల అతిపెద్ద ఆధ్యాత్మిక జాతరగా మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకునేందుకు మేడారానికి తరలివచ్చే మహోత్సవమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా, కాకతీయుల కాలం నాటి నిర్మాణ శైలిని తలపించేలా రాతి నిర్మాణ పద్ధతిలో మరో 200 సంవత్సరాలు నిలిచే విధంగా మేడారం సమ్మక్క––సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.
ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానున్నారని, 19న మేడారం పునరుద్ధరణ, అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. గత రెండు సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చుతూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని మంత్రి తెలిపారు. దాని ఫలితంగానే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70 శాతం స్థానాల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ఇదే విశ్వాసంతో రానున్న ఎన్నికలలో కూడా ప్రజలు ప్రజా ప్రభుత్వానికే మద్దతు ఇస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





చర్చ బెల్లంపల్లి :రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో కట్టుబడినట్లైతే లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసన సభ్యులు 10 వేల రూపాయలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తాసిల్దార్ జ్యోత్స్న,, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సీఐలు, తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం. చుండూరు ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కామెంట్స్

నల్గొండ జిల్లా :కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుల రద్దు ప్రభుత్వం కాదు పనుల రద్దు ప్రభుత్వంమాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ ఒక్క హామీ నెరవేర్చకుండా మాయ మాటలతో మోసం చేస్తూ వస్తుంది. రైతులను, మహిళలను విద్యార్థులను మోసం చేస్తూ సుబ్బండ వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్న పబ్బం గడుపుకుం టుంది. చంద్రబాబు చేతిలో లాటి తెలంగాణలో టోపీ పెట్టి పరిపాలన సాగిస్తున్నారు. ఒక నాయకుడు చంద్రబాబు నాయుడు అయితే మరొక నాయకులు మోడీ అయ్యాడు ఇరువురి కనుసునల్లో ప్రభుత్వ నడుస్తుంది. నేడు ప్రభుత్వ సలహాదారులుగా చంద్రబాబు మనుషులు ఉన్నారు. దీంతో నేడు జలదోపిడి జరుగుతుంది. తెలంగాణ ఇంజనీర్ ఇచ్చిన డిపిఆర్ ఆమోదిస్తే మన ప్రాంతానికి నీళ్లు వచ్చిందనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. తెలంగాణ ఇంజనీర్లు తయారు చేసిన డిపిఆర్ ఆమోదిస్తే తెలంగాణలో మునుగోడు ప్రాంతంలోని శివన్నగూడెం కిష్టరాంపల్లి ప్రాజెక్టు నక్కలగండి కి నీళ్లు రావడంతో నల్లగొండ జిల్లా సస్యశ్యామల వెయ్యేది నల్లగొండ జిల్లాలో ఉన్న నీళ్ల మంత్రి రోడ్ల మంత్రి చేసేది ఏమీ లేదు కృష్ణా జలాల విషయంలో ప్రభుత్వం సమగ్ర విషయాలతో సుప్రీంకోర్టు కెళ్లకుండా అవగాహన లోపంతో తప్పుడు సమాచారం ఇస్తే సుప్రీంకోర్టుతిరస్కరించింది. తెలంగాణలో నీటి సమస్య తీరాలంటే బీఆర్ఎస్ పార్టీ సరైనది కెసిఆర్ తోనే అది సాధ్యమవుతుంది. ప్రజలు కూడా ఆలోచిస్తున్నారు . అందుకే మొన్నటి సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారు. ఇక మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సాగునీటి పై రోడ్లపై ఎలాంటి అవగాహన లేదు మంత్రి పదవి పై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు. మంత్రి పదవి వచ్చేది తెలువదు కానీ నిత్యం మంత్రి పదవి స్మరణతో నియోజకవర్గం ప్రజలను మోసం చేస్తూ వస్తున్నారు. చండూరు పట్టణాన్ని, చౌటుప్పల్లు మున్సిపాలిటీలుగా తోపాటు రెవిన్యూ డివిజన్లు గా మార్చింది బీఆర్ఎస్ పార్టీనే నా నాయకత్వంలో ఈ ప్రాంతాన్ని అనేక విధాలుగా అభివృద్ధి చేస్తే నేడు తాను చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు .రాజగోపాల్ రెడ్డి పద్నాలుగు సంవత్సరాలు ప్రజాప్రతినిధిగా ఉండి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికి కూడా అభివృద్ధి పనిచేయలేదని అన్నారు.
చేసిన పనులకు బిల్లులు ఇచ్చే దిక్కులేదు కానీ రానున్న రెండు సంవత్సరాలలో అభివృద్ధి చేస్తాను అనడం సిగ్గుచేటు
నేను ప్రతి గ్రామంలో ప్రస్తుతం కను మరుగు కావడంతో పాటు తాగునీరు కూడా లభించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పన్నుల ప్రభుత్వం కాదు పనుల రద్దు ప్రభుత్వం

# కరీంనగర్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీదే

చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠం బిఆర్ఎస్ పార్టీదేనన్నారు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధ్యక్షతన నగర ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు గంగుల తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయాని.. బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అప్పటి వరకూ పార్టీ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, వారి సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో



కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ రెండేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ప్రజల్లో ఈ రెండు పార్టీలపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను తయారు చేస్తుందన్నారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలకు ఇంచార్జిలుగా మాజీ మంత్రి హరీష్ హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్‌లు కుమార్ లు ఉంటారని.. ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా సిద్ధంగా ఉన్నామని, సరైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఒక్కో డివిజన్‌కు ఒక్కొక్కరు బాధ్యతలు తీసుకుని ముందుకు సాగుతామని వెల్లడించారు. కొంతమంది పార్టీని వదిలి వెళ్లినా తమకు ఎలాంటి నష్టం లేదని, ఎన్ని సర్వేలు చేసినా విజయం బీఆ ర్ఎస్ పార్టీదేనని, నూటికి 90 శాతం ఫలితాలు మనకే అనుకూలంగా ఉన్నాయన్నారు. రాబోవు కాలంలో నాయకత్వంలో రానున్న15 ఏళ్లు బీఆర్ఎస్‌పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులకు సూచించారు. ఈ నెల 19 న కేటీఆర్ కరీంనగర్ పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తో పాటు మాజీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, ఆయా డివిజన్ల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి : ఎస్పీ రోహిత్ రాజు

- సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభోత్సవం
- జిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమాలు






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు,రవాణా,ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే 2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కార్యక్రమాన్ని జిల్లాలో మంగళవారం నాడు సుజాతనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు,ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.అనంతరం సుజాతనగర్ పరిధిలో రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబ సభ్యులు వారి ప్రస్తుత పరిస్థితిని అక్కడ పాల్గొన్న ప్రజలకు వివరించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు,ప్రజలు,ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రతా నియమాల ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ట్రైనీ ఆర్డీఓ మురళి,జిల్లా రవాణాధికారి భూషితా రెడ్డి, ఆర్టీసి డిఎం రాజ్యలక్ష్మి,ఎంఆర్ఓ కృష్ణ,మోటారు వాహనాల అధికారులు
వెం కట రమణ,వెంకట పుల్లయ్య,వైద్యారోగ్య శాఖ అధికారులు, సీఐలు ప్రతాప్,శ్రీ లక్ష్మి,వెంకటేశ్వర్లు,సుజాతనగర్ ఎస్సై ర మా దేవి, ఎస్సైలు రమణారెడ్డి,
ప్రవీణ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు జిల్లాల కబడ్డీ పోటీలను ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు





చర్చ:వైరా :వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం ఉప్పలచలక గ్రామంలో పంచాయతీ సర్పంచ్ గూగులోత్ శారద చందు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరు జిల్లాల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు శ్రీ చిరుమామిళ్ళ రవికిరణ్ గారితో కలసి ప్రారంభించిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు, కబడ్డీ ఆడుతూ క్రీడాకారులను ఉత్సహ పరిచారు.. ఉప్పలచలక మరియు రఘునాథపాలెం జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్ ను తిలకించారు..
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఌ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దేవుళ్ళ వీరన్న, ఉప్పలచలక గ్రామ పంచాయతీ సర్పంచ్ గూగులోత్ శారద చందు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బానోత్ రవీందర్, మాజీ సర్పంచులు భూక్యా మాన్సింగ్, గ్రామ నాయకులు తులిశింగ్, కృష్ణమూర్తి ఆంజ నేయులు, సక్రమ్, భారత్, భోజరాజు, మహేష్ సోషల్ మీడియా సభ్యులు కబీర్ సింగ్, శ్రీను, మాలోత్ రవీందర్, బాబు, సర్దార్, రాంజీ భా స్కర్, నవీన్, మోతీలాల్, నరేష్ రఘునా థపా లెం మాజీ జడ్పీటీసీ మండల పార్టీ అధ్య క్షులు వీరు, మూలగూడెం సర్పంచ్ రాజువ ురియు ఉప్పలచలక మరియు విక్రమ్ నగర్ గ్రామల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హాలో కామ్రేడ్ ఛలో ఖమ్మం

- జనవరి 18న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది సభ జయప్రదానికై వాల్ పోస్టర్ల ఆవిష్కరణ
- సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు




చర్చ, జూలూరుపాడు: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జనవరి 18న 5 లక్షల మందితో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా కదలి రావాలని జూలూరుపాడు మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నాడు స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు ప్రజల కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా ఈ ప్రాంతం నుంచి కదలి రావాలని పిలుపునిచ్చారు దేశంలో ఫాసిస్టు బీజేపీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు భారతదేశంలో విభజించి పాలించే బిజెపిని ఓడించాలన్నారు కమ్యూనిస్టులు ఎక్కడున్నారు అనే వారికి ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభ ద్వారా ఈ పాలకులు కు బుద్ధి చెబుతామన్నారు 40 దేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ ప్రతినిధులు వేలాదిగా తరలివస్తున్న ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి హలో కామ్రేడ్ ఛలో ఖమ్మం పేరుతో వేలాదిగా కదలి వచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ మం డల సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా, ఎల్లంకి మధు గుడిమెట్ల సీతయ్య, కిలారి నరేష్,
నరసింహారావు , వెం కటేష్ సురేష్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు

# జనవరి 18వ తేదీ ఖమ్మంలో జరిగేసిపిఐ 100 వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయండ




- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ

చర్చ, సత్తుపల్లి:జనవరి అనగా ఈ నెల 18వ తేదీ ఆదివారం ఖమ్మం లో జరిగే సిపిఐ 100 వసంతాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు కల్లూరు లో మీటింగ్ పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి వందేళు పూర్తి అయిందని ఈ వంద సంవత్సరాలు కాలంలో అనేక ఉద్యమాలకు పోరాటాలకు నాయకత్వం వహించి ఈ దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి ఈ దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని పోరాడిన పార్టీ సిపిఐ అని అదే విధంగా రాజభరణాల రద్దు భూస్వామ్య వ్యవస్థ రద్దు బ్యాంకులు జాతీయకరణ కోసం అనేక పోరాట నిర్వహించిందని దున్నేవాడికి భూమి కావాలని నినదించి పోరాడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలంగాణలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా జాకీర్దారులు జమీందారులు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి తెలంగాణలో 10 లక్షల ఎకరాలు భూములు పేదలకు పెంచి 4500 మంది కమ్యూనిస్టు వీరులు అమరత్వం చెందారని వారి బాటలోనే కమ్యూనిస్టు పార్టీ పయనిస్తుందని తెలిపారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒలంపిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమ వుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్య క్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపా ధ్యక్షులు వేము రాంబాబు సిపిఐ మండల కార్య దర్శి దామాల దయాకర్ రావు వెంకటే శ్వర రా వు భూషణం ప్రసాదు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



చర్చ బెల్లంపల్లి : ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ లతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు వ్యవసాయ పనిముట్లు/పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేసేందుకు పంట సాగుకు అవసరమైన వ్యవసాయ అధునాతన పరికరాలను అర్హులైన రైతులకు అందించి పంట దిగుబడి పెంచేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమం ఎస్.ఎం.ఎ.ఎం. 2025-26 లో భాగంగా అర్హులైన రైతులకు యాంత్రికరణ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు.

**బెల్లంపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ**

ప్రభుత్వం వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించి రైతులు అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా లబ్ధి పొందేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. పంట ఉత్పత్తులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న ఆధునిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో నూతన సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం





- పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే మట్టా దంపతులు

చర్చ, సత్తుపల్లి:సత్తుపల్లి రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి నియోజకవర్గం లోని సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మరియు తల్లాడ మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు, వార్డు నెంబర్స్ కు సన్మానం చేసారు తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .ఈ సందర్భంగా ప్రతి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు నెంబర్స్ ని కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేసారు.
ఈ కార్యక్రమం లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎఎంసి చైర్మన్ లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్య కర్తలు, మహిళా నేతలు ,యూత్ కాంగ్రెస్ నేతలు,యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా..

- కాంగ్రెస్ కు తిరుగులేని శక్తి కోసం సైనికుల్లా పని చేయాలి
- పదవీ బాధ్యత స్వీకార సన్నాహక సమావేశంలో డా.కవ్వంపల్లి






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళితుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. హైదరాబాద్ లోని హరిత హోటల్ ప్లాజాలో జరిగిన ఎస్సీ సెల్ నూతన రాష్ట్ర అధ్యక్షుని పదవీ బాధ్యతల స్వీకరణ సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు, జేబీ రాజు పాల్గొన్నారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాల పర్యటనలు చేపట్టి ఎస్సీల సమస్యలను తెలుసుకోవడమే కాకుండా ఎస్సీల ఐక్యతతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పాటుపడతానని కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీలు మరింత లబ్ధి పొందేలా చూస్తానన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి పాటుపడతానన్నారు. దళితుల హక్కులకు భంగం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్సీలకు గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు పార్టీకి చెందిన ఎస్సీ విభాగం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు లభించేలా చూస్తానన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్, సీనియర్ వైస్ చైర్మన్, ఆర్గనైజేషన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, పత్తి కుమార్, దెబ్బేట రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ తోపాటు 33 జిల్లాల పార్టీ దళిత నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రతిభగల గిరిజన యువతి కి క్రికెట్ కిట్ అందించిన కుంజ సూర్య




**చర్చ, ములుగు జిల్లా బ్యూరో జనవరి 13:** మంగపేట మండలం బ్రాహ్మణపల్లికి చెందిన బీర స్నేహ అనే గిరిజన యువతి కోచ్ బాడిశ ఆదినారాయణ పర్యవేక్షణలో శిక్షణ పొంది భూపాలపల్లిలో జరిగిన ఉమ్మడి వరంగల్ అండర్ 17 క్రికెట్ సెలక్షన్ అయింది. విషయం తెలుసుకున్న కుంజ సూర్య ప్రతిభగల యువతి స్నేహ కి క్రికెట్ కిట్ అందించారు.గ్రామాల్లోని గిరిజన యువతులు స్నేహని ఆదర్శంగా తీసుకుని మరికొందరు అమ్మాయిలు క్రికెట్ లో రానించి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో ఎదిగి ములుగు జిల్లా కి పుట్టిన గ్రామానికి పేరు తీసు కురావాలని సూర్య అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ,ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ విస్మరించిన మంత్రి వివేక్



**చర్చ, కోల్ బెల్ట్:**గడచిన అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన మందమర్రి మున్సిపల్ ఎన్నికల హామీని మంత్రి వివేక్ విస్మరించాడని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే.రవీందర్ ఆరోపించారు, మంగళవారం స్థానిక మందమర్రి పట్టణ బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందమర్రి మున్సిపాలిటీలో 1/70 యాక్ట్ ఎత్తివేసి రెండు సంవత్సరాలలో ఎన్నికలు నిర్వహిస్తానని చెప్పిన మాట నీటి మూటగానే మిగిలిపోయిందని ఏద్దేవా చేశారు, ఎన్నికలకు సంబంధించిన ఫైల్ పెండింగ్ లో ఉందని చెప్పిన వివేక్ ఆ యొక్క సమస్యను పరిష్కరించి ఎన్నికలు జరిపేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, గతంలో బిఆర్ఎస్ పార్టీ కూడా పట్టణ ప్రజలకు మున్సిపల్ ఎన్నికల హామీ ఇచ్చిందని బాల్క సుమన్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో మూడు సార్లు సమస్యను లేవనెత్తారని గుర్తు చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పురపాలక అభివృద్ధికి నిధులు వస్తే ఆ నిధులను రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మళ్లిస్తున్నారని ఆరోపించారు పట్టణంలోని వైకుంఠధామాలు, కేసీఆర్ పార్క్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయంటూ గుర్తు చేశారు, మంత్రిగా ఉండి మందమర్రి మున్సిపాలిటీకి చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు, రాబోయే రోజులలో ప్రజలను చైతన్యవంతం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, మద్ది శంకర్, కొంగల తిరుపతి రెడ్డి, బడికెల సంపత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు అర్ధనగ్న ప్రదర్శన



**చర్చ:- అక్కన్నపేట :** మంత్రి చెప్పిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు నష్టపరి హారం ఇప్పించాలని ఆర్డీవో కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శనగౌరవెల్లి ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతు ఆవేద ననష్టపరిహారం ఇప్పించకపోతే చావే శరణ్యం అంటున్న రైతు నందారపు సంపత్హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టు పనులలో భాగంగా భూమి కోల్పోయిన గౌరవెల్లి గ్రామానికి చెందిన రైతు నందారపు సంపత్ మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో అర్ధ నగ్న ప్రదర్శనతో నిరసన చేపట్టాడు. గౌరవెల్లి ప్రాజెక్టులో 2016లో భూమి కోల్పోయినా ఇంతవరకు నష్టపరిహారం అందించలేదని దీనిపై రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో గతంలో కూడా ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని ఆయన అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో ఎకరా 10 గుంటల భూమి కోల్పోయానని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రెవిన్యూ అధికారులు పూర్తిగా సర్వే చేసి నా తండ్రి పేరు మీద ఉన్న ఎకరం పది గుంటలు నిజమేనని తేలిన తర్వాత కూడా రెవిన్యూ అధికారులు న్యాయం చేస్తామని చెప్పి, ఇప్పటివరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు.ఈ భూమిని ఇప్పటివరకు ఎవరికీ అమ్మకాలు గాని కొనుగోలు గాని జరపలేదని ఆయన అన్నారు.దీనిపై పూర్తి విచారణ జరిపి బాధితునికి న్యాయం చేయాలని గతంలో కూడా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ రెవెన్యూ అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతు సంపత్ ఆవేదన వ్యక్తం చేస్తూ బో రున విలపించాడు. ఇప్పటికైనా నాకు న్యాయం చేయకపోతే పేద కుటుంబమైన నాకు దిక్కె వం ని, ఆత్మహత్యే శరణ్యం అని అన్నారు.పూర్తి వివరాలతో కూడిన ఆధారాలు రెవెన్యూ అది, కా రు ల దగ్గర ఉన్నాయని అవన్నీ చూసిన తర్వాత నాకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

## గౌరవెల్లి గ్రామ కొత్త కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





**చర్చ:- అక్కన్నపేట :**అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ కొత్త కాలనీలో మహా దేవ్ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పాంద్రాల దాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగను గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో అట్టహాసంగా జరుపుకుంటారని అన్నారు. ముఖ్యంగా యువతులు ముగ్గులు వేసి సంబరపడి పోతారని తెలియజేశారు. గ్రామ ప్రజలంతా ఒక్క దగ్గర కూడి జరుపుకునే పండగ సంక్రాంతి అన్నారు. గ్రామ ప్రజల ఐక్యతను చాటి చెప్పే విధంగా యూత్ సభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. యువతే దేశానికి పట్టుకొమ్మలని, యూత్ తలుచుకుంటే ఏదైనా చేసే సత్తా ఉంటుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవించి ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన జోష్ణవి, అఖిల, మానసలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు బైరి శ్రీను, పదో వార్డు సభ్యురాలు అనూష చంటి, మహాదేవ్ యూత్ సభ్యులు రాజ వంశీ, తాట్ల మహేందర్, మెడవేని అజయ్, నవీన్, మారుతి, అఖిలేష్, బొడిగె ప్రవీణ్, చిట్యాల కృష్ణ వంశీ, కృష్ణ చరణ్, బైరి వంశీ, మద్దెల సందీప్, కార్యదర్శి నిర్మల, సిఏలు, తదితరులు, పాల్గొన్నారు.

## హెచ్ పి సి కంపెనీ విజయవాడ రీజినల్ పరిధిలో గృహ అవసరాల గ్యాస్ అమ్మకం లో మొట్ట మొదటి స్థానం లో నిలిచిన సివిల్ సప్లయ్స్ పాల్వంచ ఎల్ పి జి సెంటర్








**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**హెచ్ పి సి ఎల్ కంపెనీ విజయవాడ రీజినల్ కార్యలయం రీజినల్ ఆధ్వర్యంలో రీజినల్ మేనేజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్స్ సమీక్షా సమావేశంలో ఎల్ పి జి డిస్ట్రిబ్యూషన్ అన్ని విభగాల్లో రీజినల్ పరిధిలో డోమెస్టిక్ సిలిండర్స్ సేల్స్ చేసినాందుకు గాను పాల్వంచ ఎల్ పి జి సెంటర్ మేనేజర్ ఆనంతుల లక్ష్మి నారాయణ కి రీజినల్ మేనేజర్ పంకజ్ చౌదురి, డి. జి. యం. రాహుల్ సింఘ్, ఏరియా సేల్స్ మేనేజర్ పవన్ నరేష్ నుండి ఉత్తమ ప్రతిభ కనపరచ్చినందుకు అవార్డు అందుకు న్నారు.మేనేజర్ లక్ష్మి నారాయణ నీ పంకాజ్ చౌదరి ప్రత్యేకించి అభినందించారు. రీజినల్ పరిధిలో ఒక ప్రభుత్వ అధికారి ఉత్తమ అవార్డు దక్కించుకోవడం చాలా ఆరుదని తెలిపారు. అదేవిధంగా మిగతా డిస్ట్రిబ్యూటట్స్ నీ పాల్వంచ ఎల్ పి జి సెంటర్ నీ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

రీజినల్ పరిధిలో ఇంతా కంపిటిషన్ వున్నా డిస్ట్రిబ్యూటర్స్ లో మన భద్రాద్రి జిల్లా పాల్వంచ పౌర సరఫరా సంస్థ ఎల్ పి జి సెంటర్ కి ఉత్తమ అవార్డు రావడం తో మేనేజర్ ఆనంతుల లక్ష్మీనారాయణ ప్రత్యేకించి అభినందించిన జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ.... గ్యాస్ వినియోగదారులకు సకాలం లో సరఫరా అయ్యేటట్లు, గ్యాస్ వల్ల ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు ఎప్పటికప్పుడు తెలిసేలా చర్యలు తీసుకొవ్వాలని తెలియచేశారు. భవిష్యత్తులో కూడా గ్యాస్ వినియోగదారులకు సకాలం లో గ్యాస్ సరఫరా చేస్తూ ఇలాంటి ఉత్తమ అవార్డులు, పురస్కారాలు హెచ్. పి. సి. యల్. వారినుండి తీసుకొవాలని తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో డి. సి. యస్. ఓ. ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ త్రినాద్ బాబు, హెచ్ పి గ్యాస్ మేనేజర్, ఆనంతుల లక్ష్మీనారాయణ, కంప్యూటరు ఆపేరేటర్లు రజిత, నరేష్, మెకానిక్ ప్రకాష్ లు పాల్గొన్నారు.

# కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు


- ఏసిపి వసుంధర ఐపిఎస్

**చర్చ, సత్తుపల్లి:**కల్లూరు సబ్ డివిజన్ ప్రజలకు తెలియజేయునది ఏమనగారాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కువ రోజులు సెలవులు ఉన్నందున, ప్రజలు తమ తమ గ్రామాలకు వెళ్లే సమయంలో ఇళ్లకు తాళాలు వేసి, ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ విషయాన్ని పోలీసు వారికి తెలియజేయాలి.

**కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు...**

కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరం. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు జరగకుండా



తీసుకుంటున్న చర్యల్లో భాగంగా.. గతంలో కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహించిన వారిని బైండోవర్ చేయాలని, అదేవిధంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగింది.

**చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా చర్యలు...**

పక్షులతో పాటు ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.సంక్రాంతి పండుగ వేళ యువత వినియోగించే చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకరం. ఈ దారం ఉపయోగించడం వల్ల పక్షులకు మరియు ప్రజలకు గాయాలయ్యే అవకాశం ఉంది.

ఎవరైనా చైనా మాంజా విక్రయించినా లేదా వినియోగించినా జైలు శిక్ష పడే అవకాశం ఉంది. చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణకై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని తెలియజేశారు.

# సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ

- ప్రజా సమస్యలే ప్రాతిపదిక

**చర్చ, సత్తుపల్లి:**సత్తుపల్లి లో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) -- సిపిఎం పోటీ చేయడం వెనుక బలమైన ప్రజా ఉద్యమ నేపథ్యం ఉంది. సంవత్సరాలుగా సత్తుపల్లి ప్రాంతంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటాలు చేస్తూ వస్తోంది.గనులు, పరిశ్రమలు, వ్యవసాయం ఆధారంగా ఉన్న ఈ ప్రాంతంలో ఉపాధి భద్రత, భూముల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, సాగునీటి సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ఈ సమస్యలపై అధికార పార్టీ



నిర్లక్ష్యం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా సిపిఎం ముందుకు వస్తుంది ప్రజా ఉద్యమాల ద్వారా సంపాదించుకున్న విశ్వాసం, పోరాట అనుభవంతో మున్సిపల్ పాలకవర్గంలో ప్రజల గొంతుకగా నిలవాలనే లక్ష్యంతో సిపిఎం ఈ ఎన్నికల్లో సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం కట్టుబడి ఉన్న సిపిఎం అభ్యర్థికి ప్రజలు మద్దతు ఇవ్వాలని పార్టీ కోరుతోంది.

సత్తుపల్లి అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిజాయితీ గల రాజకీయాలకు ఇది ఒక కీలక అవకాశమని సిపిఎం నాయకత్వం స్పష్టం చేసింది. కలిసి వచ్చే లౌకిక శక్తులను కలుపుకొని త్వరలోనే సిపిఎం పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలిగిపోగు సర్వేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం నాయకులు రావుల రాజబాబు, కుమారస్వామి, చావా రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ ఆడిన కేంద్ర మంత్రి బండి సంజయ్





**చర్చ:- హుస్నాబాద్:**హుస్నాబాద్ లో క్రికెట్ ఆడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్వాగతం పలికిన హుస్నాబాద్ పట్టణ బిజెపి నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ శ్రీ కొత్త కొండ వీరభద్ర స్వామి దర్శనానికి వెళ్తున్న సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు నాయకులతో కలిసి బండి సంజయ్ కుమార్ ని స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు. అనంతరం మార్గమధ్యలోని మీర్జాపూర్ రోడ్డు మర్రి ఎక్స్ రోడ్ సమీపంలో కొద్దిసేపు యువకులతో కలిసి క్రికెట్ ఆడారు. “యూనిటీ కప్ క్రికెట్ టోర్నమెంట్ల’ పేరుతో బల్లునాయక్ తండా, జిల్లెల గడ్డ, మీర్జాపూర్, వంగరామయ్య పల్లి గ్రామాలకు చెందిన యువకులు జట్లుగా ఏర్పడి క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నారు. వందలాది మంది ఈ క్రికెట్ పోటీలను వీక్షించేందుకు వచ్చారు. అటువైపు వెళుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కాన్వాయ్ ను చూసిన యువకులంతా అక్కడికి రావడంతో వెంటనే దిగిన బండి సంజయ్ వారితో కలిసి క్రికెట్ గ్రౌండ్ కు నడుచుకుంటూ వెల్లారు. క్రికెట్ పోటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. యువకుల కోరిక మేరకు క్రికెట్ పిచ్ వద్దకు వచ్చారు. క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న యువకులు బౌలింగ్ చేయగా బండి సంజయ్ బ్యాటింగ్ చేశారు. రెండు బంతులను బౌండరీ లైన్ దాటించారు. ఎలాంటి గొడవ లేకుండా ప్రశాంతంగా క్రికెట్ ఆడుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సంజయ్ క్రికెట్ ఆడే వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తోట స్వరూప, ఫిలిం బోర్డు సెన్సార్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొమ్మ గాని సతీష్,మండల అధ్యక్షుడు భూక్య సంపత్ నాయక్, పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, ప్రధాన కార్యదర్శి గాదాసు రాంప్రసాద్, రాయికుంట చందు, కార్యదర్శి వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు బోనగిరి రవి, తోట సమ్మయ్య, కాయిత అరుణ్ రెడ్డి, వరియోగుల అనంతస్వామి,ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ నాయకులు దొంతరబోయిన సాంబరాజు, నాయకులు పాల్గొన్నారు.

# "వీబీ-జీ రామ్ జీ" పథకం ఎందుకు వద్దు

- తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు రాబోతున్నాయి
- దేశవ్యాప్తంగా అదనంగా రూ.17 వేల కోట్లు వస్తాయి
- గ్రామాలకు ఆస్తులను సృష్టించే పథకం
- రైతులకు ఉపశమనం కలిగించే స్కీం
- ప్రతి ఒక్కరికీ 125 రోజుల పని కల్పించబోతున్నాం
- నేరుగా డబ్బులన్నీ కూలీల ఖాతాలోనే పడతాయి
- నిర్ణీత టైంలో పని కల్పించకపోతే వడ్డీతోసహా ఉపాధి భత్యం చెల్లించాల్సిందే
- ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్ కు ఎందుకింత అక్కసు
- నూతన ఉపాధి పథకం కావాలా వద్దా సమాధానం చెప్పాలి
- మహాత్ముడి ఆశయాలను తుంగలో తొక్కినోళ్లే...మెసలి కన్నీరు కార్చడమా
- వాంబే ఇండ్ల స్కీం పథకంలో వాల్మీకీ, అంబేద్కర్ పేర్లను ఎందుకు తొలగించారు
- ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరును తొలగించి రాజీవ్ గాంధీ పేరును పెట్టలేదా
- మీరు చేస్తే సంసారం...మేం చేస్తే వ్యభిచారమా
- కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



చర్చ :-బ్యూరో కరీంనగర్ :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వీబీ-జీ రామ్ జీ" పథకం అద్భుతమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. గ్రామానికి స్థిర ఆస్తులను సృష్టించడంతోపాటు ప్రతి ఒక్కరికి కచ్చితంగా 125 రోజుల పని దొరుకుతుందన్నారు. వ్యవసాయ సీజన్ లో కూలీలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులకు ఈ పథకం ద్వారా ఉపశమనం కల్పించబోతోందన్నారు. గతంతో పోలిస్తే ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.17 వేల కోట్లు కేటాయించబోతోందన్నారు. తెలంగాణకు సైతం రూ.340 కోట్లు అదనంగా రాబోతున్నాయని తెలిపారు. ఇంత గొప్ప పథకాన్ని అడ్డుకోవాలని చూడటం కాంగ్రెస్ నీచ రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తీసేయడంపై కాంగ్రెస్ అనవసరం రాద్ధాంతం చేస్తోందన్నారు. తొలుత ఈ పథకానికి మహాత్ముడి పేరే కాంగ్రెస్ పెట్టలేదని చెప్పారు. పాలకులు మారినప్పుడు పథకాల పేర్లు మారడం సహజమేనని, గతంలో వాల్మీకీ, అంబేద్కర్ పేర్లతో వాజ్ పేయి ప్రభుత్వం వాంబే స్కీం పేరుతో ఇండ్ల నిర్మాణ పథకాన్ని ప్రవేశపెడితే... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారి పేర్లను తొలగించి ఇందిరాగాంధీ ఆవాస్ యోజన పథకంగా మార్చారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు ఎన్టీఆర్ పేరుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుగా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

ఈరోజు సాయంత్రం కరీంనగర్ లోని త్రిధా హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ బాస సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్, రాజేంద్రప్రసాద్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ పథకం ఉద్దేశాలను వివరిస్తూనే... కాంగ్రెస్ తీరుపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...వీబీజీ రామ్ జీ పథకం అనేది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడంతోపాటు గ్రామానికి దీర్ఘకాలిక ఆస్తులు కూడబెట్టేందుకు ఉద్దేశించినది. ఉపాధి పథకం కింద ఏటా 86 వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేసినా గ్రామానికి ఆస్తులు మాత్రం పెద్దగా పెరగ లేదు. తవ్విన గుంతలే తవ్వడం వంటి పనులే చేశారు. ఈ నూతన చట్టబద్ద ఉపాధి హామీ పథకం అమలువల్ల ఏటా 1 లక్షా 51 వేల 282 కోట్ల ఖర్చవుతుందని ప్రభుత్వ అంచనా. "వీబీ-జీ రామ్ జీ" అనే పథకం కేంద్ర, రాష్ట్రాల భాగస్వామ్యం తప్పనిసరి. ఇందులో కేంద్రం వాటా 95 వేల 692 కోట్లు... అట్లాగే అన్ని రాష్ట్రాల వాటా మొత్తం కలిపి 55 వేల 589 కోట్లు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా ఈ ఏడాది 17 వేల కోట్లు అదనంగా కేంద్రం ఖర్చు చేయబోతోంది. తెలంగాణ రాష్ట్రానికి కూడా గత ఏడాదితో పోలిస్తే సుమారు 340 కోట్లు అదనంగా కేంద్రం అందించబతోంది. "వీబీ-జీ రామ్ జీ" కూలీలకే కాదు, రైతుల నెత్తిన పాలుపోసే పథకం. ఈ కొత్త చట్టంతో వ్యవసాయ సీజన్ లో గరిష్టంగా 60 రోజుల పాటు ఈ చట్టం కింద పనులు చేపట్టకుండా నోటిఫై చేసే అధికారం రాష్ట్రాలకు ఇచ్చినం. దీనివల్ల రైతులకు అదనపు భారం ఉండదు.. పేదల కూలీ పనులకు ధోకా ఉండదు... వ్యవసాయ సీజన్ లో కచ్చితంగా ఏటా 60 నుండి 80 రోజుల పని దొరుకుతుంది. ఇవిగాక జీ రామ్ జీ పథకం ద్వారా 125 రోజుల పని పక్కా... మొత్తంగా ఏటా సగటున 200 రోజులు పని పక్కా...ఈ పథకం సమర్ధవంతంగా అమలవ్వడానికి అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన నిధులను 6 నుండి 9 శాతానికి పెంచినం. ఉపాధి పనుల ఎంపిక గ్రామ సభల ద్వారా ఎంపిక. పనుల ద్వారా గ్రామానికి ఆస్తులను నిర్మించాలనేది ప్రజలే నిర్ణయిస్తారు. కేంద్ర ప్రభుత్వం గైడ్ గా వ్యవహరిస్తోందే తప్ప అజమాయిషీ చేయదు.ప్రజలకు మంచి జరుగుతుంటే కాంగ్రెస్ కు అక్కసు ఎందుకు? గ్రామానికి ఆస్తులు నిర్మించడం తప్పా? రైతులకు కూడా మేలు జరిగే పథకం కదా? తెలంగాణకు అదనంగా రూ.340 కోట్లు వస్తుంటే వద్దంటారా? వీబీ జీ రామ్ జీ పథకం కావాలా? వద్దా? కాంగ్రెస్ స్పష్టం చేయాలి.ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై నీచ రాజకీయడం సిగ్గు చేటు. వాల్మీకీ అంబేద్కర్ ఆవాస్ యోజన(వాంబే) పేరుతో వాజ్ పేయి తెచ్చిన ఇండ్ల నిర్మాణ పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారు? వాల్మీకీ, అంబేద్కర్ పేర్లను తీసేసి ఇందిరా ఆవాస్ యోజన (xxx) పథకంగా ఎందుకు మార్చారు? వాల్మీకీ, అంబేద్కర్ వంటి వారిని అవమానించినట్లా? హైదరాబాద్ ఎయిర్ పోర్టు టెర్మినల్ ను గతంలోఎన్టీఆర్ టెర్మినల్ ఉంటే తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు అని ఎందుకు పెట్టారు? గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేసిన 'ఘాంఢీ" వారసులు కాంగ్రెస్ నేతలు. వారసత్వ రాజకీయాలను వ్యతిరేకించిన గాంధీ ఆశయాలను నీరుగార్చారు. కాంగ్రెస్ అంటే జవహర్ లాల్ నెహ్రూ. ..ఇందిరాగాంధీ.. రాజీవ్ గాంధీ... సోని యాగాంధీ...రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వీళ్లే కదా?... మహాత్మా గాంధీ నిజంగా బతికుంటే... మిమ్ముల్ని, మీ ఘాంఢీ కుటుంబ వారసులను చూసి పైనున్న గాంధీ ఆత్మ క్షోభిస్తోంది. పథకాల మార్పుపై కాంగ్రెస్ చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా!శ్రీరాముడి పేరును బతికినంత కాలం పెట్టు కుంటాం. మా కార్యకర్తలు ఎక్కడికి పోయినా జైశ్రీరాం అంటా రు. మా ఊపిరి ఆగిపోయే క్షణంలో కూడా భారతమాతా కీ జై... జై శ్రీరాం అంటాం. నక్సల్స్ కాల్చి చంపుతుంటే కూడా భార తమాతాకీ జై... జై శ్రీరాం అని నినదించిన చరిత్ర బీజేపీది. రాము డి బాటలో నడుస్తాం... రాముడి ఆలయాలను నిర్మిస్తాం... మీకు నొప్పి ఏంది దేశంలో అనేక పథకాలు కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నడుస్తున్నయే కదా?. ఈ పథకానికి రాష్ట్రాల భాగస్వామ్యం కల్పిస్తే తప్పేంది? ఉపాధి కూలీ వేతనాలే సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలా మాట్లాడేది జిల్లాల పునర్ వ్యవ స్థీకరణ విషయంలో కేసీఆర్ ఇష్టానుసారంగా వ్యవ హరించారు. కుటుంబ ఆస్తులను పంచినట్లుగా కొడుకు, కూతు రు, అల్లుడి కోసం జిల్లాలను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ ప్రభు త్వం అదే తీరులో చేస్తే ఇబ్బందులు తప్పవు. తక్షణమే అఖిల పక్షం ఏర్పాటు చేయాలి...ప్రజాభిప్రాయ సేకరణ జరపాలి.బీసీ రిజర్వేషన్లపై బీజేపీ స్టాండ్ క్లీయర్ గా ఉంది. మతపరమైన రిజర్వేషన్లను తొలగించాల్సిందే. బీజేపీ అధికారంలోకి వస్తే మత పరమైన రిజర్వేషన్లను తొలగించి బీసీలకు రిజర్వేషన్లను అమలు చేసి తీరుతాం

# బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం..

- కరీంనగర్ నగర పాలక సంస్థపై
- కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..
- కాంగ్రెస్ విజయానికి నాయకులమంతా సమిష్టిగా కృషి చేస్తాం..
- ప్రత్యేక మ్యానిఫెస్టోతో
- కరీంనగర్ రూపు రేఖల్ని మార్చేస్తాం..
- అన్ని రంగాల్లో కరీంనగర్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తా..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ కాంగ్రెస్ నాయకులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. నేడు కరీంనగర్ వచ్చిన వెలిచాలను అభిమానులు, కార్యకర్తలు అడుగడుగునా వెలిచాల రాజేందర్ రావుకు ఘనంగా స్వాగతం పలికారు. వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో అలుగునూర్ చౌరస్తా నుంచి గీతాభవన్ చౌరస్తా వరకు రాజేందర్ రావ్ భారీ ర్యాలీగా తరలివచ్చారు. మహిళల మంగళ హారతులు, బోనాలు, డప్పు చప్పుళ్ళు, ఒగ్గుడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోత.. మార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు, యువత వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగు అడుగునా జనం నీరాజనం పట్టారు. మొదట అల్గునూరు చౌరస్తాలో వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రాజేందర్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాజేందర్ రావుకు గజమాలవేసి సత్కరించారు. ఆ తర్వాత కోతిరాంపూర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేందర్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించి, ఖడ్గాన్ని బహుకరించారు. సిక్కువాడి చౌరస్తాలో రాజేంద్ర రావుకు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీగా గీతా భవన్ చౌరస్తా వద్దకు చేరుకున్న రాజేందర్రావుకు కాంగ్రెస్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. గీతాభవన్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి రాజేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెలిచాల రాకతో పూలవర్షం, నినాదాలతో కరీంనగర్ నగరం మార్మోగిపోయింది. కరీంనగర్ చరిత్రలోనే ఇంత భారీ, ఇంత ఆత్మీయ, ఇంత సంస్కృతిక సంపన్న స్వాగతం ఇప్పటివరకు చూడలేదని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యాఖ్యానించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పష్టం చేశానని తెలిపారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా తాను కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు అందించిన ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతలకు టికెట్లు దక్కుతాయని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నాయకుల మంతా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. తను నగర అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించానని, మేనిఫెస్టోను ఒక భగవద్గీతలా భావిస్తూ కరీంనగర్ నగరాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్ది రాష్ట్రంలోనే పర్యటక ప్రాంతంగా తయారుచేస్తామని, కరీంనగర్ రూపురేఖలను సమూలంగా మార్చేందుకు ప్రత్యేక ప్రణాళికతో మేనిఫెస్టోతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. కరీంనగర్లో బీఆర్ఎస్ బిజెపి ఆటలు ఇక సాగనివ్వమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బిజెపి నేతలు చీకటి ఒప్పందాలు చేసుకుంటూ ఒకరి గెలుపు కోసం మరొకరు సహాయపడుతున్నారని ఆరోపించారు. వారి ఆగడాలను ప్రజలు గమనించారని వాటికి స్వస్తి పలికే రోజు అసన్నమైందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని రాజేందర్రావు పేర్కొన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు అభినందనలు తెలిపారు. రాజేందర్ రావ్ తో కలిసి కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి పాటుపడతామన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పటిష్టతకు అందరం కలిసిమెలిసి పని చేస్తామన్నారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరేపల్లి మోహన్, నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, చర్ల పద్మ, వెన్నం రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వంగర కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం ఇవ్వండి. (మంత్రి పొన్నంకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజ్ఞప్తి)



చర్చ :- మానకొండూర్ :భీమదేవరపల్లి, :రాష్ట్రంలో మొదటి దశలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వంగర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గజ్జల సృజన--రమేష్ విజయం సాధించడంతో యువతలో ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి దేవరాజు యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వంగర కో-ఆప్షన్ సభ్యత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.గత 13 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి విశ్వాసపూర్వకంగా సేవలందిస్తున్న తాను, గ్రామ అభివృద్ధికి మరింతగా దోహదం చేసేందుకు కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. పార్టీ విజయాల్లో యువత కీలక పాత్ర పోషిస్తోందని, "సమాజ సేవే నా ధ్యేయం" అని మర్రి దేవరాజు యాదవ్ పేర్కొన్నారు.

## ఘనంగా గోదా రంగనాథుల కల్యాణోత్సవం..



చర్చ,గోదావరిఖని: గోదావరిఖని బస్ డిపో సమీపంలో గల శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో మంగళవారం గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం భక్తుల నడుమ ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించబడింది.ఈ కల్యాణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, స్వామివారి దర్శనంతో పాటు కల్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, పుష్పాలంకరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ అర్చన సంతోష్ రావు అంబటి మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గోదా రంగనాథుల కల్యాణం దర్శించడం వల్ల భక్తులకు సుఖసంతోషాలు, కుటుంబ సమైక్యత, శుభఫలితాలు కలుగుతాయని తెలిపారు. కల్యాణానికి సహకరించిన భక్తులు, దాతలు, ఆలయ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమం చివరలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు, అన్నదాన కార్యక్రమం నిర్వహించి, దేవాలయ నిర్మాణానికి మరియు కల్యాణానికి సహకరించిన వారిని శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సంతోష్ రావు అంబటి, జి శ్రీనివాస్ ,పల్లెర్ల కృష్ణ ప్రసాద్ ,కోటేశ్వరరావు, మిట్ట శంకర్ ,ముప్పు రాజమౌళి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## అధికారులతో జియం రాధాకృష్ణ సమీక్ష సమావేశం




చర్చ, కోల్ బెల్ట్ :మందమర్రి ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అదేవిధంగా స్థానిక పాలవాగు ఒడ్డున నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై జనరల్ మేనేజర్ రాధాకృష్ణ పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, సంబంధిత పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జియం జి.ఎల్ ప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు తో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా రత్నం లక్ష్మి వైస్ చైర్మన్ గా శంకర్ రవీందర్రావు



చర్చ బెల్లంపల్లి :మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన పాలకవర్గాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో మంగళవారం ప్రకటించింది. కాసిపేట మండల కేంద్రానికి చెందిన రత్నం లక్ష్మిను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించగా, భీమిని మండలానికి చెందిన రవీందర్ రావును వైస్ చైర్మన్‌గా నియమించారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా మొత్తం 17 మందికి చోటు దక్కింది. నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన రత్నం లక్ష్మి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, పార్టీ నాయ కత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి, మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామని రత్నం లక్ష్మి ఈ సందర్భంగా వెల్లడించారు.

## క్విడ్ గంజాయిని పట్టుకున్న కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:ఖమ్మం జిల్లాకు తరలిస్తున్న భారీ మొత్తంలో లిక్విడ్ గంజాయిని కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఒడిశాలోని చిత్రకొండ ప్రాంతం నుంచి ఖమ్మం వైపు అక్రమంగా తరలిస్తున్న లిక్విడ్ గంజాయిని నిఘా ఉంచిన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనలో సుమారు 3 లీటర్ల లిక్విడ్ గంజాయిను పోలీసులు పట్టుకున్నారు. దీని అంచనా విలువ సుమారు రూ. 15 లక్షలుగా అధికారులు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

లిక్విడ్ గంజాయిని పట్టుకోవడం రాష్ట్రంలోనే అరుదైన ఘటనగా పోలీసులు పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ పోలీసులు హెచ్చరించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని తెలిపారు.

# ఓటర్ లిస్టు మార్పుపై ఆగ్రహించిన మాజీ మంత్రి





GANGULA KAMALAKAR
Member of Legislative Assembly
Karimnagar-26
Govt. of Telangana.

H.No. 3-1-227,
Christian Colony, KARIMNAGAR.
Ph: 0878-2233333 Cell: 9177783333
email: kamalakarmla@gmail.com
email: meesevakosam@gmail.com

Date:13-01-2026

To
The District Collector,
Karimnagar.

Madam,

Sub:- Municipal Elections 2026 – Carving of Divisions & Preparation of Voter Lists – Violation of Government Orders – Action – Reg.

I would like to bring to your notice that, for ensuing Muncipal Elections, the Karimnagar Municipal Authorities have violated the procedures as mentioned in G.O.Ms.No.144 and prepared the voter list and carved the divisions with vested interests or dereliction of duties.

Some of points are mentioned here under.

- Violation of G.o.Ms.No.144 Dt:21-6-2025 – Boundaries and House Nos are not maintained while carving the Divisions.
- Draft Roll published on 1-1-2026 – Votes Included One division into other division. (objection filed – but not taken any action)
- While carving the Divisions – We filed objections – But, not observed our objections and prepared the voter lists without following the rules0.
- Particularly, my house no 3-1-227 christian colony included in 52 Division as mentioned in Delimitation GO and also in Draft publication. Surprisingly, in final publication included in Division No.53. Then, it is crystal clear that the Officer who prepared this voter lists done with carelessness and may be with dereliction of duties. Nearly 326 votes of 52 Division are included in 53 Division with vested interest by the concerned. Hence, the voters may confuse while going to the Polling Stations
- Similarly, we noticed the same in Divisions No.29, 63 and 12.

Therefore, I request you to look into this matter personally and take necessary action for rectifying the irregularities and take stringent action against the guilty positively.

Yours Sincerely,

(Gangula Kamalakar)

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాత్రికి రాత్రే ఓటర్ లిస్టును మార్చిన వ్యక్తులను గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సరియైన ఓటర్ లిస్టును ప్రకటించాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఓటర్ లిస్టు రాత్రికి రాత్రే మార్చారని.. కేవలం ఇది బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు వారికి దక్కకుండా చేసిన కుట్రలో భాగంగానే జరిగిందని గంగుల ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు వణుకు పుడుతుందన్నారు. తప్పుల తడకగా ఉన్న ఓటరు జాబితా పై రెండు పార్టీలు స్పందించకపోవడం పట్ల వారి ఉద్దేశం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంటి ఓటర్ లిస్ట్‌ను తాము నివసిస్తున్న డివిజన్ కాకుండా వేరే డివిజన్ కు మార్చడం పట్ల ఎవరి హస్తముందో తేల్చాలని డిమాండ్ చేశారు. ఒక ఎమ్మెల్యేకి ఇలా జరిగితే మిగతా సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. ఓటర్ లిస్ట్ రూపొందించిన సమయంలో కంప్యూటర్ ఆపరేటర్ వద్ద ఎవరు ఉన్నారు.? జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ఆదేశాలు లేకుండానే ఈ మార్పులు ఎలా జరిగాయని మాజీ మంత్రి ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్‌కు తెలియకుండా ఇంత పెద్ద ఎత్తున అవకతవకలు ఎలా జరిగాయన్న విషయాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకునే ఉద్దేశంతోనే కావాలనే ఓటర్ లిస్ట్‌ను తప్పుల తడకగా తయారు చేశారని గంగుల ఆరోపించారు. ఈ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. వెంటనే బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సరైన ఓటర్ లిస్ట్ ప్రకటించాలని లేనిచో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా ఎమ్మెల్యే

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ర్యాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గరిగంటి కరుణాకర్
- కరుణాకర్ కుటుంబానికి స్వంతంగా రూ.3 లక్షలు, ప్రభుత్వం తరపున ఒక లక్ష రూపాయలు అందజేసి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కాపాడుకుంటామన్న ఎమ్మెల్యే మేడిపల్లి









**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచి, తన గొప్ప మనసును చాటుకున్నాడు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ర్యాలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గరిగంటి కరుణాకర్ నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. గతంలోనే బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం నేరుగా కరుణాకర్ ఇంటికి వెళ్లి సొంతంగా 3 లక్షల రూపాయలతో పాటు ప్రభుత్వం తరఫున ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని కరుణాకర్ కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా, అండగా ఉండి ఆదుకుంటామని కుటుంబానికి భరోసా కల్పించారు.కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టి కాపాడుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పెద్దన్నలా అండగా ఉండి ఆదుకుంటామన్నారు. కాగా కరుణాకర్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు చొప్పదండి నియోజకవర్గం ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

# రిజిస్ట్రేషన్లలో మార్గదర్శకాలు పాటించాలి






**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** భూములు, ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలు తూచా తప్పకుండా పాటించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సబ్ రిజిస్ట్రార్లను, తహసిల్దార్లను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధి కారులు, మున్సిపల్ కమిషనర్లు, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల ్దార్లు, సుడా అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. భూముల రిజిస్ట్రేషన్లు, నిషేధిత జాబితా, లేఅవుట్ తదితర అంశాలపై సమీక్షించారు.గత సమావేశంలో చర్చించిన విధంగా అన్ని శాఖల వద్ద నవీకరించిన భూముల నిషేధిత జాబితా ఒకే రకంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ జాబితా సబ్ రిజిస్టర్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, తహసిల్దార్ స్థాయిలో తప్పక అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ జాబితాకు సంబంధించిన ప్రతిని కార్యాలయాల్లో అందరికీ అందుబాటులో ఉండే చోట ప్రదర్శించాలని తెలిపారు. కొనుగోలుదారులు, అమ్మకందారులు భూముల రిజిస్ట్రేషన్ కు వెళ్లే ముందు కొన్ని సూచనలను తెలియజేస్తామని, ఈ మార్గదర్శకాలు కొనుగోలు, అమ్మకం దారులు చదువుకునేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఇంటి నెంబరు ఆధారంగా రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తే మున్సిపల్ నుండి జారీ చేసిన ఎస్ఓపి ఉత్తర్వుల్లోని మార్గదర్శకాలు అనుసరించాలని అన్నారు. అక్రమంగా ఉన్న హౌస్ నెంబర్లు ఇప్పటికే రద్దు చేశామని, ఆ జాబితా అన్ని సబ్ రిజిస్టర్ ఆఫీసర్లకు పంపిస్తామని తెలిపారు. రిజిస్టర్ చేసే ముందు రిజిస్ట్రారు ప్రభుత్వ నిబంధనలన్నీ పరిగణలోకి తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ కు ముందు లేఅవుట్ ప్రక్రియను పరిశీలించాలని అన్నారు.
అనంతరం తహసిల్దార్లతో సమావేశమయ్యారు. ప్రజాసేవలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుందని, తహసిల్దార్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సందర్శించాలని తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా రిజిస్ట్రార్ పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :**పురస్కరించుకొని ముగ్గులు పోటీలు ,కొత్తగూడెం క్లబ్ లో మంగళవారం నిర్వహించారు ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు యువతులు,బాలికలు పాల్గొన్నారు. వేస్తున్న ముగ్గుల రంగవల్లులు మహిళా జడ్జీలపర్యవేక్షణ కన్నులపడుగగా జరుగుతుంది వైశ్య ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తాటిపల్లి శంకర్ బాబు, కార్యవర్గం కొదుమూరి శ్రీనివాస్,పల్లపోతూ శ్రీనివాస్, ఐత ప్రకాష్ రావు, బోగ నారాయ ణ,పకృతి ప్రేమికులు కూర శ్రీధర్,మహిళా జడ్జీలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు ప్రముఖ వాఖ్యత తేరాల వీరభద్రరావు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పర్వదిన విశిష్టతను తనదైన శైలిలో వాక్యనాలుచేస్తూ ప్రాంగణం అలరాడింది

# ఆయన చూపు సజీవం
# నేత్రాలను దానం చేసిన కుటుంబం

- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**చర్చ,గోదావరిఖని:**మంచిర్యాల జిల్లా చెన్నూరు కు చెందిన జంగ భగవంత రెడ్డి (72) మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా ఉంది. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని మాతంగి కాంప్లెక్స్ లోని సంఘమిత్ర సూపర్ మార్కెట్ నిర్వాహకుడు జంగ సతీష్ తండ్రి భగవంత రెడ్డి నేత్రాలను దానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో పని చేసి రిటైర్డ్ అయిన భగవంత రెడ్డి, మంగళవారం తెల్లవారుజామున హైదరా బాద్ కు చికిత్స కోసం తరలిస్తుం డగా అకాల మరణం చెందాడు. నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును వస్తుందని, మృతుని కొడుకు సతీష్ కు జర్నలిస్ట్ యూనియన్ పెద్దపల్లి జిల్లా ఎథిక్స్ కమిటీ కో కన్వీనర్ పందిళ్ళ శ్యామ్ సుందర్, సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అవగాహన కల్పించారు. దీంతో తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా సమాజహితం కోసం నేత్రాలను దానం చేయడానికి మృతుని భార్య విజయమ్మ, కొడుకు సతీష్ - సరిత, కూతురు - అల్లుడు గిరిజ - నవీన్, మనుమడు అక్షిత్ రెడ్డి, మనుమరాళ్ళు అక్షయ, తమన్వీ ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు. విషాదంలో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శిసానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు, వెద్దీ అనంతరాములు కవిత, తాడబోయిన రాములు, నూతి సురేష్ కుమార్ తోపాటు ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి, పరిణిధులు కైలాసం, డాక్టర్ సత్తయ్య, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి.మల్లికార్జున్, ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# చైనా మాంజా విక్రయించిన ఇద్దరిపై కేసులు నమోదు
## బెల్లంపల్లి వన్ టౌన్ పోలీసుల తనిఖీలు మాంజా స్వాధీనం




**చర్చ బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో చైనా మాంజా విక్రయం, వినియోగంపై పోలీస్ శాఖ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, వాటిని ధిక్కరించి చైనా మాంజాను విక్రయిస్తున్న వ్యాపారులపై బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఎస్హెచ్ఓ కే శ్రీనివాసరావు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పోస్ట్ ఆఫీస్ బస్తికి చెందినవెంగళ రాజమల్లు,53, వెంగళ విజయ 46 సంవత్సరాలు, పై కేసు నమోదు చేశారు,పోలీసులకు విశ్వసినేనైనా సమాచారం మేరకు పట్టణంలో పోలీసులు పల్లి షాపులలో తనిఖీ నిర్వహించారు, చైనా మాంజా వాడకం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలగడమే కాకుండా, మనిషి ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని పోలీసులు హెచ్చరించారు. గాలిపటాలు ఎగురవేయేటప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మాంజాను ఉపయోగించకూడదని, సాధారణ దారంతోనే సంక్రాంతి పండుగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు.ఇకముందు కూడా ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తప్పవని, ఎవరినీ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు. బెల్లంపల్లి ప్రజలందరూ చైనా మాంజాను వాడకుండా, ఎవరి ప్రాణాలకు హాని కలగకుండా సంక్రాంతి పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని వన్ టౌన్ ఎస్హెచ్ఓ శ్రీనివాసరావు కోరారు.

## ఏవైనా ఉంటే గవర్నమెంట్‌ను అడుక్కోండి



**మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్ వెంకటస్వామికి నిరసన సెగ తగిలింది. తమ ప్రాంత సమస్యలపై క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజలు మంత్రిని నిలదీశారు. ముఖ్యంగా రహదారి పనులు కూడా చేపట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఒక్క అభివృద్ధి పని కూడా కనిపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు.స్థానికుల ప్రశ్నలతో మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర అసహనానికి గురయ్యారు. సమస్యలపై నిలదీసిన ప్రజలతోనే మంత్రి వివేక్‌తో పాటు డీసీసీ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి దురుసుగా ప్రవర్తించారు. రహదారి అవసరమైతే ప్రభుత్వాన్ని అడుక్కోండంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. తమ సమస్యల గురించి వినకుండా, దురుసుగా వ్యవహరించారంటూ మంత్రి వివేక్ తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.

## మేడారం జంపన్నవాగు ప్రధాన ఆర్చీకి కలరింగ్




**తాడ్వాయి(ములుగు):** మేడారం జంపన్నవాగుకు ముందు భాగంలో ఉన్న ఆర్చీకి దేవస్థానం అధికారులు కలరింగ్ పనులు చేపట్టారు. మహాజాతర సందర్భంగా ప్రధానంగా దేవస్థానంలో ఆర్చీగేట్, పూజారుల, భక్తుల వసతి గృహాలు, అన్నదాన సత్రాలు, హుండీల భద్రత గదులు పలు నిర్మాణాలకు రంగులు వేస్తున్నారు.దొంగలున్నారు జాగ్రత్త..తాడ్వాయి: వనదేతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చే భక్తులను పోలీస్, దేవాదాయ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మేడారంలో దొంగలు ఉన్నారని, భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జేబు దొంగల ఫొటోలను ముద్రించిన ఫ్లెక్సీలను దేవస్థానం ప్రాంగణం, పరిసరాల్లో ఏర్పాటు చేశారు. భక్తులు భక్తిభావంతో సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి వస్తున్నారని, అదును చూసి భక్తుల డబ్బులు, సొమ్ములను దోచుకుంటున్నారని అధికారులు తెలిపారు.

## జనగామ జిల్లాను రద్దు చేస్తే ఊరుకోం



**జనగామ:** జిల్లాల పునర్‌వ్యవస్థీకరణ పేరుతో జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే జిల్లా అగ్నిగుండం అవుతుందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. జనగామలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆరు జిల్లాలను కలిపి తిరిగి వరంగల్ జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు నాయుని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న జనగామ జిల్లాను రద్దు చేయాలని చూస్తే ఇక్కడి ప్రజలు ఊరుకోరన్నారు.జిల్లాకు సర్వాయి పాపన్న పేరును పెడతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, ఇప్పుడు ఏకంగా జిల్లానే లేకుండా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. కడియం శ్రీహరి ముందు నుంచీ జనగామ జిల్లాను వ్యతిరేకించారని గుర్తు చేశారు. జనగామ జిల్లాను మూసేయాలని చూస్తే ప్రభుత్వమే మూత పడుతుందన్నారు. జనగామ జిల్లాను వరంగల్ కమిషనరేట్ పరిధి నుంచి తొలగించి ప్రత్యేకంగా ఎస్పీని కేటాయించాలన్నారు.

## రూ. 15 లక్షల లిక్విడ్ గంజాయి పట్టివేత, ఇద్దరి అరెస్ట్

- ఒక బైక్ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి రెహమాన్



**చర్చ, కొత్తగూడెం క్రైమ్:**ఎవరికి అనుమానం రాకుండా తరలిస్తున్న లిక్విడ్ గజ్జయిని కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ వివరాలను వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో వన్ టౌన్ సిఐ శివప్రసాద్ కి విశ్వసినీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా టీవీఎస్ జూపిటర్ స్కూటీ పై వస్తుండగా వారిని తనిఖీ చేశారు. వారి వద్ద నిషేధిత గంజాయి నుండి తయారుచేసిన హాశిష్ ఆయిల్ (గంజాయి ఆయిల్) 3 కేజీలు దాని విలువ సుమారు 15 లక్షలు ఉంటుంది. ఆ ఆయిల్ తో పాటు తరలిస్తున్న చతిస్గడ్ రాష్ట్రం బస్తర్ జిల్లా జగదల్పూర్ కు చెందిన తింతి బేల, ఒడిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా లిమతం గ్రామానికి చెందిన ఇంతంగి మీనారావు లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి హాశిష్ ఆయిల్ తో పాటు ఒక స్కూటీ, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందని, ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ముద్దాయిలను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# ట్రాఫిక్ చలాన్ల విషయంలో అలా చేయొద్దు సీఎం ప్రతిపాదనపై బీజేపీ ఫైర్!



**హైదరాబాద్ :**ట్రాఫిక్ చలాన్లు, వాటిపై ఇచ్చే డిస్కౌంట్లపై సోమవారం సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమ య్యాయి. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారికి చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి ఓ కీలక ప్రతిపాదన చేశారు. ఇకపై ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్లు ఉండవన్న సీఎం.. వాహనం రిజిస్ట్రేషన్ సమయంలోనే యజమాని బ్యాంకు ఖాతాను అనుసం ధానం చేయాలని సూచించారు. ఆ తర్వాత వాహనదారులు ఏదైనా నిబంధన ఉల్లంఘిస్తే.. జరిమానా మొత్తం నేరుగా బ్యాంకు ఖాతా నుంచి కట్ అయ్యేలా టెక్నాలజీ తీసుకురావాలని ప్రతిపాదించారు. అయితే దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. కొందరు దీన్ని సమర్థిస్తుంటే.. మరికొందరు వ్యతిరేకి స్తూ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా దీనిపై బీజేపీ స్పందించింది. సీఎం రేవంత్ ప్రతిపాదనను తప్పుపట్టింది.అలా చేయడం కరెక్ట్ కాదు.ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించే వారి బ్యాంకు ఖాతాల నుంచి.. నేరుగా జరిమానా కట్ అయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదన రాజకీయాల్లో కూడా దుమారం రేపుతోంది. దీనిపై స్పందించిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ట్రాఫిక్ చలాన్లపై సీఎం నిర్ణయాన్ని తప్పుపట్టారు. ట్రాఫిక్ నిబంధనలను సక్రమంగా అమలు చేయడానికి తాము వ్యతిరేకం కాదని చెప్పారు. అయితే వాహనదారుల నుంచి జరిమానా వసూలు కోసం.. వారి బ్యాంకు అకౌంట్లను ఆర్టీఏ వ్యవస్థతో అనుసంధానించడం సరైంది కాదన్నారు. దీన్ని తాము పూర్తిగా తీసుకుంటారు?రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన విధానం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు రాంచందర్ రావు. ఇలా చేయడం వల్ల సామాన్యుల బ్యాంకు ఖాతాల వివరాలు, వారి ఆర్థిక గోప్యత ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'సంచార్ సాథీ'యాప్ వల్ల ప్రజల ప్రైవసీకి ముప్పు ఉందని అప్పట్లో కాంగ్రెస్ ఆరోపణలు చేసిందని.. మళ్లీ ఇప్పుడు అదే వారు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ఆ పార్టీ.. ప్రజల బ్యాంకు ఖాతాల్లోకే చొరబడి డబ్బులు కట్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. వారిది ద్వంద్వ వైఖరిని అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వింతగా ఉందని రాంచందర్ రావు ఎద్దేవా చేశారు. ఈ ప్రతిపాదనతో కాంగ్రెస్ హిపోక్రసీ బయటపడిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు.కాగా, సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన ట్రాఫిక్ చలాన్ ఆటో డెబిట్ వ్యవస్థ అమలులోకి వస్తే.. తప్పుడు చలాన్లు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సీసీటీవీ వ్యవస్థలు తప్పుగా నంబర్ ప్లేట్లను గుర్తించడం, తప్పుడు ఉల్లంఘనలు రికార్డ్ చేసే ప్రమాదం ఉందని అంటున్నారు. ఇలాంటి తరుణంలో ఆటో డెబిట్ వ్యవస్థ వస్తే జరిమానా కట్ అయిపోతుంది. దీంతో అలాంటి తప్పుడు చలాన్లను కోర్టులో సవాల్ చేసే హక్కును వాహన యజమానులు కోల్పోతారని నిపుణులు అంటున్నారు. అంతేకాకుండా ప్రజల సున్నితమైన ఆధార్, పాన్ కార్డు వంటి డేటా లీక్ అయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఇక సైబర్ మోసాలు కూడా జరిగే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. మరి ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఎంత వరకు ముందుకు తీసుకెళ్తుందో వేచి చూడాలి.

## సీఎం ఫొటోల వివాదం తెలంగాణాలో సంచలన సిట్ ఏర్పాటు




**హైదరాబాద్, జనవరి 13 :** హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డిప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్‌నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు డీజీపీ.సీఎం ఫొటోలు పోస్ట్ చేసిన కేసు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.మహిళా ఐఏఎస్ అధికారిపై వార్తలపై.తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు.బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులుఈ రెండు కేసుల్లో నిందితులపై దీటా సెక్షన్లు 75, 78, 79, 351(1), 352(2) కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.సిట్ దర్యాప్తుఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు.సిట్ సభ్యుల వివరాలునార్త్ రేంజ్ జాయింట్ సీపీ – శ్వేతచేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్‌హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మిసైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబువి జిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్ కుమార్‌సీసీఎస్ ఏసీపీ -- గురు రాఘవేంద్రసీఐ సెల్ ఇన్‌స్పెక్టర్ -- శంకర్ రెడ్డిసైబర్ సెల్ ఎస్సై -- హరీశ్

## సన్మానం తీరు మారింది రహదారిని సాధించిన వారిని అభినందించిన హైడ్రా కమిషనర్




**మేడ్చల్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న హైడ్రా కార్యాలయంలో సోమవారం ఒక అరుదైన, స్ఫూర్తిదాయకమైన సంఘటన చోటుచేసుకుంది. సాధారణంగా పనులు పూర్తి చేసిన అధికారులను ప్రజలు సన్మానించడం చూస్తుంటాం.. కానీ ఇక్కడ కమిషనర్ ఏవీ రంగనాథ్ బాధితులనే సన్మానించి అందరినీ ఆశ్చర్యపరిచారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీలో 'డాలర్ మెడోస్ష కాలనీ ఉంది. దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేఅవుట్‌లో 250 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి.అయితే.. అక్కడి ఐదు ఎకరాల భూమిని అభివృద్ధి చేస్తున్న ఒక వ్యక్తి.. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ రహదారిని ప్రహరీ గోడ కట్టి మూసేశారు. దీనివల్ల కాలనీ నివాసితులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ అన్యాయంపై కాలనీ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా.. హైడ్రా విభాగం తక్షణమే స్పందించింది. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, అక్రమ కట్టడాలను తొలగించి ప్రజలకు రహదారిని పునరుద్ధరించారు.ఈ విజయానికి గుర్తుగా కాలనీవాసులు సోమవారం హైడ్రా కార్యాలయానికి చేరుకున్నారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ కి మిఠాయిలు తినిపించి.. శాలువాతో సత్కరించాలని వారు భావించారు. కానీ రంగనాథ్ వారి విజ్ఞప్తిని సున్నితంగా తిరస్కరించి.. రివర్స్ సన్మానం చేశారు. తన హక్కుల కోసం పోరాడి విజయం సాధించిన కాలనీ ప్రతినిధులను కమిషనర్ స్వయంగా శాలువాలతో సత్కరించారు. 'అక్రమాలను సహించకుండా నిలబడిన మీరే నిజమైన హీరోలు, మీరు మరికొందరికి ఆదర్శం' అని ఆయన ప్రశంసించారు.ఈ సమస్య పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించిన హైడ్రా ఇన్‌స్పెక్టర్ నరేష్‌ను కూడా కమిషనర్ ప్రత్యేకంగా అభినందిం చారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజల మధ్య సమన్వయం ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయో ఈ ఘటన నిరూపించింది. రహదారి ఆటంకాలు తొలగిన వెంటనే దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు అక్కడ సిమెంట్ రోడ్డు నిర్మించి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచారు. ఆక్రమణలపై మౌనంగా ఉండకుండా.. చట్టబద్ధమైన మార్గాల్లో అధికారులను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ఈ ఉదంతం ప్రజల్లో పెంచింది. డాలర్ మెడోస్ కాలనీవాసులు ప్రదర్శించిన ఈ చైతన్యం ఇతర ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి ఒక దిక్సూచిగా మారుతుందని హైడ్రా కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ పోరుకు లైన్ క్లియర్ ఖరారైన బీసీ రిజర్వేషన్‌లు




**హైదరాబాద్, జనవరి 13 :**తెలంగాణలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ బీసీ డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వంకు కీలక నివేదికను సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫారసుల ప్రకారం మొత్తం 50 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ కోటాను మినహాయించిన తరువాత మిగిలిన రిజర్వేషన్లను బీసీలకు కేటాయించాలని సూచించింది. పట్టణ ప్రాంతాల్లో గ్రామాలతో పోల్చితే ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉన్న నేపథ్యంలో వారికి కలిపి 15 శాతానికి పైగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు తెలుస్తోంది.బీసీలకు మాత్రం 34 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్ స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. ఈ నివేదిక ఆధారంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లను ఒకటి, రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. అనంతరం తుది వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పురపాలక శాఖ అందజేయనుంది.ఇదిలా ఉండగా, రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, ఆరు కార్పొరేషన్లలో మొత్తం 52,42,993 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,358 మంది పురుష ఓటర్లు కాగా, 26,80,005 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. ఇతర ఓటర్ల సంఖ్య 630గా ఎన్నికల సంఘం ప్రకటించింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా తుది ఓటర్ల జాబితా ఇప్పటికే ప్రచురితమైంది.బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పణతో పాటు ఓటర్ల తుది జాబితా విడుదల కావడంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## రేవంత్‌రెడ్డిది అహంకారమా అజ్ఞానమా




**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ట్రాఫిక్ చలాన్‌లను ఆటోడెబిట్ ద్వారా నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి వసూలు చేయాలని సీఎం పోలీసులకు సూచించడంపై ఆయన మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి కనీస రాజ్యాంగ స్ఫూర్తి లేదు, అవగాహన లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి మాట అంటే ఆదేశమని, అలాంటి ఆదేశానికి చట్టబద్ధత, నియమనిబద్ధత ఉండాలని శ్రవణ్ చెప్పారు. సీఎం స్థాయి వ్యక్తి ఏదిపడితే అది మాట్లాడటం కరెక్టు కాదని, అలా మాట్లాడితే ఆ వ్యక్తి జోకర్‌గా మిగిలిపోతారని అన్నారు. రేవంత్‌రెడ్డి జోకర్‌లా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని, ఆయనది అహంకారమా, అజ్ఞానమా, అమాయకత్వమా..? తెలియదని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి ట్రాఫిక్ చలాన్‌లపై 50 శాతం డిస్కౌంట్ ఇస్తమని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు నేరుగా బ్యాంకు ఖాతాల నుంచి ఆటోడెబిట్ ద్వారా చలాన్‌లను వసూలు చేయాలని సూచించడం దారుణమని అన్నారు. ఆటోడెబిట్ ద్వారా ట్రాఫిక్ చలాన్‌లను వసూలు చేయాలనే నిర్ణయంతో సీఎం.. విచ్చలవిడి అవినీతికి, దోపిడీకి తెరలేపారని ఆరోపించారు.శ్రవణ్ మాట్లాడుతూ, ఇటీవల ప్రభాస్ పెద్దమ్మ కేటీఆర్‌ను కలిసినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ వస్తుందని ఆమె చెప్పినందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం కోపంతో స్పందించి చిత్రానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. జీవో ఉన్నట్టే ఇచ్చి, తర్వాత హైకోర్టు స్టే వస్తుందనేలా సన్నాహాలు చేసినట్టుగా ప్రభుత్వం ప్రవర్తించిందని ఆరోపించారు.ఒక సినిమాకు అనుమతి ఇస్తూ, మరొక సినిమాను నిరాకరించడం వెనుక స్పష్టమైన రాజకీయ ఉద్దేశం ఉందని శ్రవణ్ ప్రశ్నించారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ప్రమేయం లేకుండా సీఎం స్వయంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న హరీశ్ రావు వ్యాఖ్యలు సత్యమని ఆయన అన్నారు.ఈ వివాదంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడే తీరును కూడా శ్రవణ్ తీవ్రంగా విమర్శించారు. ఆత్మగౌరవం ఉంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే తన మంత్రిపదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభాస్ సినిమా భారీగా విడుదలై కలెక్షన్లు సాధిస్తున్నప్పటికీ, ఈ వివాదంతో రాజకీయ రంగంలో చర్చలు మళ్లీ పెరిగాయి. సినిమా రంగం కూడా అధికార నిర్ణయాల కారణంగా రాజకీయ చర్చల్లోకి లాగబడుతున్నదని ఈ విషయం మరోసారి స్పష్టమైంది.

# అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగు కొత్త పనులకు గ్రీన్ సిగ్నల్



**అమరావతి, జనవరి13 :** అమరావతిలో పలు ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్ జరుగుతోందని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. అమరావతి మండలంలోని 3 గ్రామాల్లో మొదటి రోజే 1000 ఎకరాలు పూలింగ్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. అంటే మూడు గ్రామాల్లో 25 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తైందని చెప్పుకొచ్చారు. అమరావతి మండలం కర్లపూడిలో మంగళవారం రోడ్డు పనులకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. నిన్న ల్యాండ్ పూలింగ్ ప్రారంభానికి వెళ్లిన మంత్రిని రోడ్డు వేయాలని రైతులు కోరారు. రైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి.. కాంట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించారు. కర్లపూడి నుంచి అనంతవరం వరకు.. 2.9 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వారం రోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.స్పోర్ట్స్ సిటీ అవసరం.భూములిచ్చిన రైతులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ దగ్గరుండి రైతులను ఒప్పిస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి జరగాలంటే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ అవసరమని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా 80 శాతం భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రవీణ్ చెప్పారని అన్నారు. 80 శాతం పూలింగ్ పూర్తి కాగానే మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి, టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. రైతులకు ఇచ్చే ప్లాట్లలో ముందుగా రెండు వరుసల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు. కర్లపూడిలో 3.9 కిలోమీటర్ల రోడ్డు బాగోలేదని నిన్న గ్రామ సభలో అడిగారని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు



**శ్రీకాకుళం, జనవరి 13 :** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ తుదిశ్వాస విడిచారు. తలకు గాయం కావడంతో చికిత్స పొందుతూ ఆయన సోమవారం కన్నుమూశారు. ఆ మృతిపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.అంత్యక్రియలకు హాజరు కావాలి.సూర్యనారాయణ అంత్యక్రియలకు టీడీపీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు హాజరు కావాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలోనే వారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా సూర్యనారాయణతో తనకు ఉన్న అనుబంధాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నా.. ఎప్పుడూ ఆయన సాధారణ జీవితం గడిపారని కొనియాడారు. నిజాయితీగా ఎంతో ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన సూర్యనారాయణ అందరికీ ఆదర్శమని కీర్తించారు. టీడీపీకి సూర్యనారాయణ చేసిన సేవలు ఎప్పుడూ మరిచిపోమని, వారి కుటుంబంపై తనకు అత్యున్నత గౌరవం ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పండగపూట ప్రయాణికులకు శుభవార్త చెప్పిన ప్రభుత్వం




**విశాఖపట్నం :** ఫ్రీ బస్సు, ఆర్టీసీ ఛార్జీలపై కీలక ప్రకటన సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు ప్రయాణమైన వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పండుగ వేళ ఆర్టీసీ ఛార్జీల పెంపు లేదని, అలాగే మహిళల కోసం తీసుకువచ్చిన ఉచిత ప్రయాణ సౌకర్యం యథవిధిగా కొనసాగుతుందని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. ఈ ఏడాది అదనపు ఛార్జీల భారం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ బస్సులు అక్రమంగా ఛార్జీలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఆ బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున పండుగ కానుకగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. దీని ప్రకారం, ఈ సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా.. ఆర్టీసీ ఛార్జీల్లో ఎటువంటి పెంపు ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ బస్సులు కూడా అక్రమంగా అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేస్తామని తెలిపారు. సొంత, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే వారు జాగ్రత్తగా, క్షేమంగా తమ ఊళ్లకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అదనపు బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చింది. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై ఈ రద్దీ ప్రభావం పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం యథవిధిగా కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీపై వస్తున్న వార్తల నేపథ్యంలో, వాటిని అరికట్టేందుకు ఇప్పటికే అధికారులు రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీలు పెంచితే ఫిర్యాదు చేయడానికి ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల ఈసారి ఏపీలో ప్రయాణికులకు సంక్రాంతి ప్రయాణ ఇబ్బందులు తప్పుతాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.సంక్రాంతి రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కూడా ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. ప్రయాణికుల సౌకర్యార్థం 12 జన్‌సాధారణ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఇవి విజయవాడ – విశాఖపట్నం రూట్‌లో నడవనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు జనవరి 15వ తేదీ మినహా, జనవరి 12 నుంచి 18వ తేదీ వరకు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ముందస్తు రిజర్వేషన్ అవసరం లేదు. రైల్వే శాఖ తీసుకున్న ఈ నిర్ణయంతో సాధారణ ప్రయాణికులకు పెద్ద ఊరట లభించనుంది.

# దుర్గమ్మ భక్తులకు గుడ్‌న్యూస్ ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా సేవలు




**విజయవాడ, జనవరి13 :** ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా దేవాదాయ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలను అధికారికంగా ప్రారంభించింది. దర్శన టిక్కెట్లు, సేవా పూజలు, ప్రసాదం, వసతి గదుల బుకింగ్ వంటి అనేక సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చని తెలిపింది. క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను ప్రవేశపెట్టినట్లు దేవాదాయ శాఖ పేర్కొంది. నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని వెల్లడించింది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వాట్సాప్ నంబర్ 9552300009ను వినియోగించుకోవాలని సూచించింది. దర్శనం, ప్రసాదం, పూజా సేవల వివరాలు వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. భక్తులు తమకు కావాల్సిన సంప్రదించాలని సూచించింది.శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయని వెల్లడించింది .ఆర్జిత సేవలు.అమ్మవారికి నిర్వహించే ఆర్జిత సేవలు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పొందవచ్చని చెప్పుకొచ్చింది. దేవస్థాన వసతి గదుల కేటాయింపు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ప్రత్యేక డిజిటల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఇు= కోడ్, కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపుల సౌకర్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. దళారులను నమ్మవద్దని దేవస్థానం అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన అధికారిక సేవలనే వినియోగించుకోవాలని దేవస్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఇస్రో PSLV-C62 ప్రయోగం విఫలం కారణాలు చెప్పిన మాజీ ఇస్రో ఇంజనీర్



**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) 2026 సంవత్సరాన్ని భారీ ప్రయోగంతో ప్రారంభించింది. జనవరి 12న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి 'వర్క్‌హార్స్‌గా పిలవబడే పీఎస్ఎల్వీ (ూూాఎ-జ62) రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. దేశ రక్షణ, వ్యవసాయం మరియు విపత్తు నిర్వహణ కోసం రూపొందించిన 'అన్వేష' ఉపగ్రహంతో పాటు నేపాల్, థయిలాండ్ వంటి దేశాలకు చెందిన మరో 15 చిన్న ఉపగ్రహాలను ఇది మోసుకెళ్లింది. అయితే, అందరూ ఊహించినట్లుగా ఈ ప్రయోగం విజయవంతం కాలేదు.అసలేం జరిగింది?రాకెట్ ప్రయాణం మొదటి రెండు దశల్లో అత్యంత సాఫీగా సాగింది. కానీ, మూడవ దశ చివరిలో ఊహించని సాంకేతిక సమస్య ఎదురైంది. ఉపగ్రహాలను సరైన కక్ష్యలోకి నెట్టాల్సిన మూడవ దశ ఇంజిన్ పనితీరులో తేడా రావడంతో రాకెట్ తన దారి తప్పింది. అంతరిక్షంలో ఏదైనా వస్తువు భూమి చుట్టూ తిరగాలంటే దానికి ఒక నిర్దిష్టమైన వేగం (సెకనుకు సుమారు 7.6 కి.మీ) ఉండాలి. కానీ ఈ ప్రయోగంలో రాకెట్ ఆ వేగాన్ని అందుకోలేకపోయింది.ఖచ్చితమైన వేగం ంరియు దిశను అందుకోకపోవడంతో, ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరడానికి బదులుగా తిరిగి భూమి వైపు ప్రయాణించాయి. భూ వాతావరణంలోకి తిరిగి ప్రవేశించే క్రమంలో గాలితో కలిగే ఘర్షణ వల్ల ఏర్పడిన విపరీతమైన వేడికి (వేల డిగ్రీల ఉష్ణోగ్రత) ఆ ఉపగ్రహాలన్నీ ఆకాశంలోనే కాలిపోయాయి. వీటి అవశేషాలు ఎవరికీ హాని కలగకుండా సముద్రంలో పడిపోయి ఉండవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఎదురుదెబ్బల నుంచి నేర్చుకునే ఇస్రోపీఎస్ఎల్వీ రాకెట్ చరిత్రలో ఇది నాలుగో వైఫల్యం మాత్రమే. అయితే 2025లో జరిగిన ప్రయోగం (జ61) కూడా ఇంచుమించు ఇలాంటి కారణంతోనే విఫలం కావడం ఆందోళన కలిగించే అంశం. రాకెట్ నాజిల్ లో సమస్య ఉందా లేక ఒత్తిడిలో తేడా వచ్చిందా అన్న కోణంలో ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటికే విచారణ ప్రారంభించారుఅంతరిక్ష ప్రయోగాలు అత్యంత కఠినమైనవిక చిన్న పొరపాటు జరిగినా మొత్తం మిషన్ విఫలమవుతుంది. అయినప్పటికీ, ఇస్రోకు ఇలంటి ఎదురుదెబ్బల నుండి పాఠాలు నేర్చుకుని, రెట్టింపు ఉత్సాహంతో తిరిగి వచ్చే అద్భుతమైన చరిత్ర ఉంది. త్వరలోనే లోపాలను సరిదిద్దుకుని భారత్ అంతరిక్ష రంగంలో మరిన్ని విజయాలు సాధిస్తుందని ఆశిద్దాం.

# బీ అలర్ట్.. ఆ ప్లాట్లు కొన్నవారికి రెరా వార్నింగ్!




**అమరావతి, జనవరి 13:** ఆంధ్రప్రదేశ్ రెరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథరిటీ) వెంచర్ డెవలపర్లకు, ప్లాట్ల కొనుగోలుదారులకు కీలక సూచనలు చేసింది. రెరాలో ఇప్పటి వరకు నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఏపీ రెరా చైర్మన్ శివారెడ్డి సూచించారు.రెరా అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు, ఫ్లాట్‌లు కొని వినియోగదారులు నష్టపోవద్దని సూచించారు. 2019లో ప్రభుత్వం మారడం, కరోనా పరిణామాల వల్ల చాలా మంది నిర్మాణదారులు, డెవలపర్లు, కొనుగోలుదారులు రెరాలో వారి ప్రాజెక్టులను నమోదు చేసుకోలేదని అన్నారు. అలాంటివారికి మార్చి 31 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. క్వార్టర్లీ అప్డేట్స్ సకాలంలో దాఖలు చేయని డెవలపర్లకు కూడా 50 శాతం పెనాల్టీపై దాఖలు చేసే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.అథరిటీలో తమ ప్రాజెక్టులను నమోదు చేసుకోని వారు కనీసం ప్రకటనలు ఇవ్వడం గానీ, విక్రయించడంగానీ, అగ్రిమెంట్ చేసుకోవడం గానీ చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపైన ప్రాజెక్టు వ్యయంలో 10 శాతం పెనాల్టీ విధిస్తామని చైర్మన్ శివారెడ్డి హెచ్చరించారు. డాక్యుమెంటేషన్ అంతా రెరా వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చన్నారు. నూతన రెరా కమిటీ ఏర్పాటై నాలుగు నెలలు అయిన సందర్భంగా కొనుగోలుదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ఉమ్మడి 13 జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ నెల 28, 29 తేదీల్లో కడపలో అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు.

# ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు వారికి పండగే



**అమరావతి, జనవరి 13:** ఏపీ ఎక్సైజ్ పాలసీల రాష్ట్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన మార్పులు చేసింది. బార్ల వ్యాపారులకు ఊరటనిచ్చేలా బార్లపై విధించిన అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేసింది. 2019 నవంబర్ నుంచి బార్లపై ఉన్న ప్రత్యేక తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది సర్కార్. ఈ మేరకు మంగళవారం.. ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా.. జీఓ ఎంఎస్ నంబర్ 24ను జారీ చేశారు.ప్రధాన మార్పులు ఇవే.ఇకపై రిటైల్ షాపులు, బార్ల మధ్య ఒకే మద్యానికి రెండు ధరలు ఉండవు. ధరల్లో సమానత్వం పునరుద్ధరణ. ఏపీఎస్‌బీసీఎల్) డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల్, ఎఫ్ఎల్‌పై అదనపు పన్ను విధింపు ఉండకూడదని ఆదేశం.ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ.2025 బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలు చేస్తూ నిర్ణయంఈ నిర్ణయం బార్ల వ్యాపారులకు పెద్ద ఊరటగా మారనుంది. ఇలాంటి మార్పులతో బార్ల వ్యాపారులకు గణనీయంగా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్, డిస్టిలరీస్ కమిషనర్, ూూాదీజూ అధికారులు ఈ మార్పుల అమలుకు బాధ్యత వహించనున్నారు. ఈ ఉత్తర్వులు నేటి నుంచి(2026 జనవరి 13) నుంచి అమలులోకి వస్తాయి. గతంలో బార్లకు రిటైల్ షాపుల కంటే ఎక్కువ ధరకు మద్యం సరఫరా అవుతుండటం వల్ల వ్యాపారంలో ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి తలెత్తేది. ఇప్పుడు ధరల సమానత్వంతో బార్లకు బిగ్ రిలీఫ్ అనే చెప్పుకోవచ్చు.

# సంక్రాంతి వేళ మందుబాబులకు షాక్ మద్యం ధరలు భారీగా పెంపు




**అమరావతి, జనవరి 13:** సంక్రాంతి పండుగ వేళ ఏపీ ప్రభుత్వం షాకిచ్చింది. మద్యం ధరలను భారీగా పెంచేసింది. అన్ని రకాల మఅబశ్రీశ్రీద్యం బాటిళ్లపై రూ.10.. రిటైలర్ల మార్జిన్‌లో 1 శాతం పెంచింది. ఈ మేరకు సోమవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ఈ పెంపు ఐఎంఎఫ్ఎల్, ఫారిన్ లిక్కర్‌కు వర్తిస్తుందని అధికారులు తెలిపారు. రూ.99 ధరలో లభించే కొన్ని బ్రాండ్లు, బీరు, వైన్, రెడీ టు డ్రింక్స్‌పై మాత్రం ధరల పెంపు వర్తించదని స్పష్టంచేశారు. అలాగే బార్లపై విధిస్తున్న రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.

# ఏపీ మెడికల్ కౌన్సిల్ కీలక నిర్ణయం డాక్టర్లకూ వాట్సాప్ సేవలు



**అమరావతి, జనవరి 13:**ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్రవ్యాప్తంగా వైద్యులకు ఉపయోగకరంగా ఉండేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సేవలను ప్రారంభించింది. వైద్యులు తమ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్, ఇతర కౌన్సిల్ సేవల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది.సోమవారం సచివాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారికంగా ఈ సేవలను ప్రారంభించారు.డాక్టర్లు 9030999616 నంబర్‌కు మెసేజ్ చేయటం ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. దీని ద్వారా 10 రకాల సేవలు అందుబాటులో ఉంచారు. నూతన రిజిస్ట్రేషన్లు, సర్టిఫికేట్ పునరుద్ధరణ, అవసరమైన పత్రాల వివరాలు, స్లాట్ బుకింగ్, క్రెడిట్ పాయింట్ల వంటి మొత్తం 10 రకాల సేవలు అందించనున్నారు. మరోవైపు కేవలం టెక్స్ట్ మెసేజ్‌లే కాకుండా, వైద్యులకు సులభంగా అర్థమయ్యేలా వివరణాత్మక వీడియోలు, ప్రశ్నలు, జవాబుల ఫార్మాట్‌లో సమాచారాన్ని పొందుపరిచారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరి రావు.. ప్రస్తుతం కౌన్సిల్‌లో సుమారు1.3 లక్షల మంది వైద్యులు నమోదై ఉన్నారని వెల్లడించారు. వీరికి సేవలను మరింత వేగవంతం చేసేందుకు ఈ ఏఐ ఆధారిత వాట్సాప్ సేవలు తెచ్చినట్లు వెల్లడించారు. అలాగే రెన్యువల్ ప్రక్రియను డీసెంట్రలైజ్ చేసి.. జిల్లా స్థాయి సెంటర్లలో అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మాండేటరీ క్రెడిట్ పాయింట్లను కూడా తగ్గించామని వివరించారు. మరోవైపు ఈ ఏఐ చాట్‌బాట్ వల్ల వైద్యులకు సమయం ఆదా అవ్వడమే కాకుండా.. 24 గంటలూ నమ్మకమైన సమాచారం అందుబాటులో ఉంటుందని అధికారులు వెల్లడించారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రాష్ట్రంలో వైద్యుల రిజిస్ట్రేషన్, వైద్య విద్య ప్రమాణాలను పర్యవేక్షించే సంస్థ, వైద్యులు సరైన ప్రమాణాలతో సేవలు అందించేలా చూస్తూ ఉంటుంది, ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహిస్తుంది, అలాగే వైద్యులకు జిల్లా స్థాయిలో రిజిస్ట్రేషన్, రెన్యువల్ వంటి సేవలను అందిస్తుంది. ఏపీలో వైద్య సేవలు అందించే వైద్యులందరూ ఇక్కడ రిజిస్టర్ చేసుకోవాలి.జవీజు క్రెడిట్ పాయింట్లు, వాటికి సంబంధించిన నిబంధనలను అమలను ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పర్యవేక్షిస్తూ ఉంటుంది. వైద్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుటుంది, అవసరమైతే వారి లైసెన్స్‌లను సస్పెండ్ చేస్తుంది.

# రెండో వన్డేలో టీమిండియాలో భారీ మార్పులు



- నేడు రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య రెండో వన్డే
- ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఇండియా

రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్‌ల మధ్య నేడు జరగనున్న రెండో వన్డే మ్యాచ్ చాలా ప్రత్యేకం. మొదటి మ్యాచ్ గెలిచిన ఇండియా ఇప్పటికే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు రెండో మ్యాచ్ కూడా గెలిస్తే, 3 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధిస్తుంది. మరో వన్డే మిగిలి ఉండగానే సిరీస్ సొంతం చేసుకుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత క్రికెట్ టీమ్ మేనేజ్‌మెంట్ పటిష్టమైన, బ్యాలెన్స్‌డ్ టీమిండియా ప్లేయింగ్ ఎలెవెన్‌ను బరిలోకి దించాలని చూస్తోంది. అయితే, రెండో వన్డేకి ముందు భారత జట్టుకు ఒక ఎదురుదెబ్బ తగిలింది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా సిరీస్ నుంచి వైదొలిగాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తుండగా సుందర్‌కు సైడ్ స్ట్రెయిన్ సమస్య వచ్చింది. ఆ తర్వాత మెడికల్ టీం సలహా మేరకు మిగిలిన రెండు మ్యాచ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. సుందర్ లేకపోవడం జట్టు కూర్పుపై కొత్త చర్చకు దారితీసింది. వాషింగ్టన్ సుందర్ సిరీస్ నుంచి దూరం కావడంతో భారత జట్టు 26 ఏళ్ల ఆయుష్ బదోనిని వన్డే జట్టులోకి తీసుకుంది. ఇప్పుడు రాజ్‌కోట్‌లో బదోనికి భారత్ తరపున వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. ఇండియాకు 5వ స్థానంలో పరుగులు చేయగల, బౌలింగ్ లో కూడా సహాయపడే ఆల్ రౌండర్ అవసరం ఉంది. బదోని ఈ విభాగానికి సరిగ్గా సరిపోతాడు. ఆయుష్ బదోని దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్నాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో ఢిల్లీ తరపున బ్యాట్, బాల్ రెండింటితోనూ సహకరించాడు. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో కీలక సమయాల్లో వికెట్లు తీసి తన ఆల్ రౌండ్ ప్రతిభను కూడా ప్రదర్శించాడు. అతని వద్ద ఆఫ్ స్పిన్ బౌలింగ్ ఎంపిక ఉంది, ఇది రాజ్‌కోట్ పిచ్‌పై ఉపయోగకరంగా ఉంటుంది. జట్టులో నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్ వంటి ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయి. అయితే రెడ్డి ఒక ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ మరియు జట్టు ఇప్పటికే ముగ్గురు ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగే యోచనలో ఉంది. అదే సమయంలో, జురెల్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ మరియు బౌలింగ్ చేయడు, ఇది జట్టు సమతుల్యతను దెబ్బతీస్తుంది.

# టీ20ల్లో కొత్త చరిత్ర సృష్టించనున్న వైభవ్ సూర్యవంశీ

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకే ఒక్క పేరు మార్మోగిపోతుందొ అదే వైభవ్ సూర్యవంశీ. బీహార్‌కు చెందిన ఈ 14 ఏళ్ల కుర్రాడు తన బ్యాటింగ్ విధ్వంసంతో ప్రపంచ క్రికెట్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరుస్తున్నాడు. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి, అతి పిన్న వయసులో సెంచరీ చేసిన ఆటగాడిగా ఇప్పటికే చరిత్ర సృష్టించిన వైభవ్, ఇప్పుడు మరో భారీ ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయిని చేరుకోవడానికి అతను కేవలం 299 పరుగుల దూరంలో ఉన్నాడు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ తన టీ20 కెరీర్‌లో 18 ఇన్నింగ్స్‌లలో 701 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ చూస్తే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే.. ఏకంగా 204.37 స్ట్రైక్ రేట్‌తో అతను బ్యాటింగ్ చేస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచుల్లో 62 సిక్సర్లు, 53 ఫోర్లు బాదాడు. ఇప్పుడు అతను తన తదుపరి 5 ఇన్నింగ్స్‌లలో 299 పరుగులు సాధిస్తే, ప్రపంచంలోనే అత్యంత వేగంగా 1000 టీ20 పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ లతో కలిసి అగ్రస్థానంలో నిలుస్తాడు. ఒకవేళ కేవలం 4 ఇన్నింగ్స్‌లలోనే ఈ పరుగులు చేస్తే, అతను ఈ రికార్డుకు ఏకైక యజమాని అవుతాడు. ప్రస్తుతం టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రికార్డు ఆస్ట్రేలియా ఆటగాళ్లు షాన్ మార్ష్, బ్రాడ్ హాడ్జ్ (చెరో 23 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉంది. వారి తర్వాత మాథ్యూ హేడెన్ (24 ఇన్నింగ్స్‌లు) ఉన్నాడు. భారతీయుల విషయానికి వస్తే, దేవదత్ పడిక్కల్ 25 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించి టాప్‌లో ఉన్నాడు. ఇప్పుడు వైభవ్ గనుక తన ఫామ్‌ను కొనసాగిస్తే వీరందరి రికార్డులు కనుమరుగవ్వడం ఖాయం. ముఖ్యంగా ఐపీఎల్ 2026 సీజన్ వైభవ్ కెరీర్‌కు అత్యంత కీలకం కానుంది. కేవలం ఐపీఎల్ లేదా దేశీయ క్రికెట్ మాత్రమే కాదు, త్వరలో జరగనున్న ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో కూడా వైభవ్ సూర్యవంశీ భారత జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. ఆయుష్ మాత్రే సారథ్యంలో టీమిండియా బరిలోకి దిగుతుండగా, వైభవ్ తన మెరుపు ఇన్నింగ్స్‌లతో భారత్‌కు ఆరోసారి ప్రపంచకప్ అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. ఇటీవల ఆసియా కప్‌లో కేవలం 32 బంతుల్లోనే సెంచరీ బాదిన వైభవ్, అదే ఊపును కొనసాగిస్తే 1000 పరుగుల ప్రపంచ రికార్డు సాధించడం అతనికి పెద్ద కష్టమేమీ కాదు.



# చరిత్ర సృష్టించేందుకు రోహిత్ శర్మ సిద్ధం



భారత క్రికెట్ జట్టు మాజీ సారథి, 'హిట్ మ్యాన్' రోహిత్ శర్మ మరో అరుదైన మైలురాయిని అందుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. న్యూజిలాండ్‌తో రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో నేడు జరగనున్న రెండో వన్డే ఇంటర్నేషనల్ (మ్యాచ్‌లో రోహిత్ సరికొత్త చరిత్ర సృష్టించే అవకాశముంది. వన్డే ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ శర్మ ప్రస్తుతం దూసుకుపోతున్నాడు. ఇప్పటివరకు 280 వన్డేల్లో 272 ఇన్నింగ్స్ ఆడిన రోహిత్, 49.11 సగటుతో మొత్తం 11,542 పరుగులు చేశాడు. ఈ రెండో వన్డేలో రోహిత్ మరో 38 పరుగులు చేస్తే, దక్షిణాఫ్రికా దిగ్గజ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (11,579 పరుగులు) రికార్డును అధిగమిస్తాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఎనిమిదవ ఆటగాడిగా రోహిత్ నిలుస్తాడు. కేవలం పరుగులే కాదు, హాఫ్ సెంచరీల విషయంలోనూ రోహిత్ ఒక ముఖ్యమైన మైలురాయికి దగ్గరగా ఉన్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేస్తే, వన్డేల్లో అత్యధిక సార్లు 50ం స్కోర్లు చేసిన ఆటగాళ్ల జాబితాలో భారత దిగ్గజం రాహుల్ ద్రవిడ్‌తో (95 హాఫ్ సెంచరీలు) సమానంగా ఎనిమిదో స్థానంలో నిలుస్తాడు. ప్రస్తుతం రోహిత్ ఖాతాలో 94 యాభై ప్లస్ స్కోర్లు ఉన్నాయి. ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రికీ పాంటింగ్ వంటి దిగ్గజాలు రోహిత్ కంటే ముందున్నారు. వడోదరలో జరిగిన మొదటి వన్డేలో రోహిత్ శర్మ 26 పరుగులకే వెనుదిరిగినప్పటికీ, భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. అయితే, రాజ్‌కోట్ స్టేడియంలో టీమ్ ఇండియా రికార్డు 2020 నుంచి అంత ఆశాజనకంగా లేదు. ఈ నేపథ్యంలో, రోహిత్ తన వ్యక్తిగత రికార్డులతో పాటు జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాలని అభిమానులు కోరుకుంటున్నారు. న్యూజిలాండ్‌తో రెండో వన్డేకు భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, ఎల్ రాహుల్ (కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, అర్షదీప్ సింగ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, ఆయుష్ బదోని.

# బెంగళూరు వరుసగా రెండో విజయం

మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండో విజయం నమోదు చేసింది. యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. యూపీ నిర్దేశించిన 144 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 12.1 ఓవర్లలో అలవోకగా ఛేదించింది. గ్రేస్ హారిస్ (85 పరుగులు; 40 బంతుల్లో) ధనాధన్ ఇన్నింగ్స్‌కు తోడు స్మృతి మంధాన (47లి పరుగులు) రాణించింది. యూపీ బౌలర్లలో షిఖా పాండేకు 1 వికెట్ దక్కింది. ఓ మోస్తారు ఛేదనలో ఆర్సీబీ దూకుడుగా ఆడింది. ముఖ్యంగా ఆర్సీబీ ఓపెనర్ గ్రేస్ (85 పరుగులు; 40 బంతుల్లో 10x4, 5x6) ధనాధన్ ఇన్నింగ్స్‌తో రఫ్ఫాడించింది. ముఖ్యంగా డాటిన్ వేసిన ఆరో ఓవర్‌లో హారిస్ చెలరేగింది. వరుసగా 4, 6, 4, 6, 6, 4 బాది 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసింది. ఆమెకు తోడుగా స్మృతి కూడా ఆకట్టుకుంది. ఈ ఇద్దరి జోరుకు ఆర్సీబీ 10 వికెట్ల తేడాతో నెగ్గేలా కనిపించింది. కానీ జట్టు స్కోర్ 137 పరుగుల వద్ద హారిస్ భారీ షాట్‌కు ప్రయత్నించి శిఖా బౌలింగ్‌లో ఔటైంది. ఆ తర్వాత రిచా ఘోష్ (4) మ్యాచ్ పూర్తి చేసింది. అంతకుముందు యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (45లి పరుగులు; 35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), డియాంద్రా డాటిన్ (40లి; 37 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మెగ్ లానింగ్ (14 పరుగులు), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (20 పరుగులు), హర్లీన్ డియోల్ (11 పరుగులు) పరుగులు చేశారు. ఒక దశలో 7 ఓవర్లకు 39/1తో ఉన్న యూపీ తర్వాత ఎనిమిది బంతుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది. దీంతో యూపీ 50 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో దీప్తి, డాటిన్ యూపీని ఆదుకున్నారు. ఈ జోడీ ఐదో వికెట్‌కు 70 బంతుల్లో 93 పరుగులు జోడించింది. ఆర్సీబీ బౌలర్లలో నాదైన్ డి క్లెర్క్, శ్రేయాంక పాటిల్ చెరో 2, లారెన్ బెల్ 1 వికెట్ దక్కించుకుంది. ఆర్సీబీకి ఇది వరుసగా రెండో విజయం కాగా, యూపీకి వరుసగా రెండో ఓటమి.



# రిటైర్మెంట్ ప్రకటించిన ఆస్ట్రేలియా కెప్టెన్ అలీసా హీలీ

ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ అలీసా హీలీ తన రిటైర్మెంట్ ప్రకటించడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. భారత్‌తో జరగనున్న సిరీస్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్-బై చెప్పబోతున్నట్లు ఆమె స్వయంగా వెల్లడించింది. ఆటపై ఉండాల్సిన పోటీతత్వం తగ్గిందని భావించడం వల్లే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు హీలీ పేర్కొంది. ఈ నిర్ణయాన్ని మంగళవారం జరిగిన ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపింది. ఫిబ్రవరి 15 నుంచి భారత్‌తో ప్రారంభమయ్యే సిరీస్ మ్యాచ్ ఆమెకు చివరిది. ఇందులోభాగంగా 3 టీ 20, 3 వన్డేలు, పెర్త్ వేదికగా 1 టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. తన కెరీర్‌ను స్వదేశంలో భారత్ జట్టుపై ముగించడం ఆనందంగా ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. "ఆస్ట్రేలియా తరఫున ఆడటం అంటే నాకు చాలా ఇష్టం. కానీ ఆటపై ముందు నుంచి ఉన్న పోటీ తత్వం ఇప్పుడు లేదు. అందుకే ఆట నుంచి రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను. భారత్‌తో ఇక ముందు జరిగే టీ 20 మ్యాచ్‌లో నేను ఆడటంలేదు. కానీ స్వదేశంలో భారత్‌తో ఆఖరి సారిగా వన్డే ,టెస్ట్ మ్యాచ్‌లను ఆడే అవకాశం నాకు లభించినందుకు చాలా సంతోషంగా ఉంది" అని అలీసా హీలీ తెలిపారు. హీలీ తమ టీమ్ అందరినీ, వారితో కలిసి ఆడే ఆటను, అలానే జెర్సీని ఎంతో మిస్ అవుతానని తెలిపింది." నా జట్టుతో కలిసి ఆడే ఆట, చేసే అల్లరిని, నా గేమ్‌ను చాలా మిస్ అవుతాను. రిటైర్ అయిన తర్వాత నా దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉండదు. చివరి సారిగా ఈ జెర్సీని ధరించి ఆడే అవకాశం లభించినందుకు నేను కృతజ్ఞురాలిని" అని హీలీ అన్నారు. తాను గత కొన్ని సంవత్సరాలుగా గాయాలతో పోరాడటం చేస్తున్నట్లు, అది మానసికంగా తీవ్ర ప్రభావం చూపిందని హీలీ చెప్పింది. "కొన్ని గాయాల కారణంగా, నేను కొన్నిసార్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. దాని కారణంగా ఆడేటప్పుడు శక్తి క్రమంగా తగ్గిపోయేది. ఈ క్రమంలో మళ్లీ పుంజుకోవడం కష్టంగా మారింది" అని తెలిపింది. వయసు పెరిగే కొద్దీ ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం తనలో లేదని క్రమంగా తగ్గుతుందని అమె అన్నారు. "నాలో మ్యాచ్ ఆడాలలన్న పోటీతత్వం ఉండేది. నేను



పోటీపడాలనుకుంటాను, గెలవాలనుకుంటాను , మైదానంలో నన్ను నేను సవాల్ చేసుకోవాలనుకుంటాను. కానీ నాకు కొంచెం వయసు పెరిగే కొద్దీ, ఇంతకు ముందు ఉన్నంత పోటీ తత్వం నాలో లేదు. క్రమంగా తగ్గుతూ వస్తుంది" అని ఆమె స్పష్టం చేసింది. అలీసా హీలీ రిటైర్మెంట్ ప్రకటనపై క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బర్గ్ స్పందించారు. మహిళా క్రికెట్ చరిత్రలో హీలీని అత్యుత్తమ క్రీడాకారిణిగా అభివర్ణించారు. "అలిస్సా ఈ ఆట చరిత్రలో అత్యుత్తమ క్రీడాకారిణులలో ఒకరు . తన 15 ఏళ్ల కెరీర్‌లో మైదానంలోనూ, బయట కూడా ఎంతో సహకారాన్ని అందించారు. ఆస్ట్రేలియన్ క్రికెట్ తరఫున, నేను అలిస్సాకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎంతో మందికి స్ఫూర్తినిచ్చి, తనతో పాటు ఆట తీరును కూడా మార్చింది" అని గ్రీన్‌బర్గ్ అన్నారు. గత పది సంవత్సరాలుగా మహిళా క్రికెట్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యంలో హీలీ కీలక పాత్ర పోషించింది.



# వివాదంలో యశ్ టాక్సిస్

## మహిళా కమిషన్ నోటీసులు

కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.



తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను.షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళీ మళ్ళీ నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్ళి హోటల్ కి వెళ్ళి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పుడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోక పోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.

---

# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

# బోల్డ్ మూవీ అన్న రజనీకాంత్... ఆనందంతో పొంగిపోయిన శివకార్తికేయన్

నటుడు శివకార్తికేయన్ నటించిన తాజా చిత్రం 'పరాశక్తి'పై అగ్ర తారల నుంచి ప్రశంసల వెల్లువెత్తుతున్నాయి. సూపర్‌స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ ఈ సినిమాను ప్రత్యేకంగా అభినందించడం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాన్ని శివకార్తికేయన్ స్వయంగా మీడియా సమావేశంలో పంచుకున్నారు.మంగళవారం చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. "నా తలైవర్ రజనీకాంత్ సార్ నిన్న ఫోన్ చేసి సినిమా గురించి మాట్లాడారు. 'ఇది చాలా బోల్డ్ సినిమా. ముఖ్యంగా సెకండాఫ్ అద్భుతంగా ఉంది' అని మెచ్చుకున్నారు. నా నటనను కూడా ఆయన ప్రశంసించడం చాలా సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు.అంతేకాకుండా, కమల్ హాసన్ కూడా సినిమా చూసి చిత్ర బృందాన్ని అభినందించారని శివకార్తికేయన్ వివరించారు. "కమల్ సార్ నుంచి ప్రశంసలు అందుకోవడం అంత సులభం కాదు. ఆయన నాతో ఐదు నిమిషాల పాటు సినిమా గురించి మాట్లాడారు. ఇది నాకు దక్కిన పెద్ద గౌరవం" అని ఆనందం వ్యక్తం చేశారు.సుధా కొంగర దర్శకత్వం వహించిన 'పరాశక్తి' చిత్రం, 1960లలో తమిళనాడులో జరిగిన హిందీ వ్యతిరేక ఉద్యమం నేపథ్యంలో తెరకెక్కింది. శివకార్తికేయన్‌కు ఇది 25వ చిత్రం కావడం విశేషం. ఆయన సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, అథర్వ కీలక పాత్ర పోషించారు. జి.వి. ప్రకాశ్ సంగీతం అందించిన ఈ సినిమా జనవరి 10న పొంగల్ కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చింది.




# జపాన్‌లో పుష్ప-2 విడుదల

## జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్






ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే గ్లోబల్ వైడ్ వైరల్ అయ్యాయి. భారత్‌లో ఐదు భాషల్లో విడుదలైన 'పుష్ప 2', ఇప్పటికే సంచలన వసూళ్లతో 'ఇండస్ట్రీ హిట్'గా నిలిచింది. ఇప్పుడు జపాన్ మార్కెట్‌ను కూడా కొల్లగొట్టడం ద్వారా ఇండియన్ సినిమా ఖ్యాతిని మరింత పెంచాలని మైత్రీ మూవీ మేకర్స్ ఎ÷–లాన్ చేస్తున్నారు.



# క్లైమాక్స్ లో పెద్ది.. ఫస్ట్ హాఫ్ కట్ రెడీగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథనాయకుడిగా బుచ్చిబాబు దర్శకత్వంలో –పెద్ది– తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.ఆర్సీ 16వ చిత్రంగా ప్రేక్షకుల ముందుకొస్తుంది. అన్ని పనులు పూర్తి చేసి పాన్ ఇండియాలో మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ తేదీ విషయంలో టీమ్ ఎక్కడా రాజీ పడటం లేదు. ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన తేదికే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని బుచ్చిబాబు అండ్ కో పని చేస్తుంది. ఇప్పటికే షూటింగ్ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. లిరికల్స్ సింగిల్స్ రూపంలో ప్రచారం కూడా మొదలు పెట్టారు.

తొలి లిరికల్ –చికిరి చికిరి– పాట ఏ రేంజ్ లో కనెక్ట్ అయిందో చెప్పాల్సిన పనిలేదు. అన్ని పాటల రికార్డులను –చికిరి చికిరి– తిరగరాసింది. మోస్ట్ లవ్ బుల్ సాంగ్ గా నెట్టింట ట్రెండింగ్ లో నిలిచింది. రెహమాన్ ఈజ్ బ్యాక్ అనిపించిన సాంగ్ ఇది. చాలా కాలం తర్వాత రెహమాన్ తెలుగు సినిమాకు పనిచేయడం ...తొలి సాంగ్ సక్సెస్ అవ్వడంతో అతడు అంతే సంతోషంగా ఉన్నాడు. తర్వాత రిలీజ్ అయ్యే పాటలు ఎలా ఉంటాయి? అని శ్రోతల్లో ఆసక్తి పెరిగిపోతుంది. ఈనేపథ్యంలో తాజాగా షూటింగ్ అప్ డేట్ కూడా వచ్చేసింది.బ్యాలెన్స్ షూటింగ్ చకాచకా పూర్తి చేస్తున్నారు. దీనిలో భాగంగా క్లైమాక్స్ షూట్ హైదరాబాద్ లో ప్రారంభమైంది. ఓ భారీ సెట్ లో చరణ్ సహా ప్రధాన పాత్రలపై కీలక సన్నివేశాలతో పాటు, యాక్షన్ ఎపిసోడ్స్ ను చిత్రీకరిస్తున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని టీమ్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే ప్రధమార్ధం కట్ మొత్తం సిద్దమైందని నిర్మాణ వర్గాల నుంచి అందుతోన్న సమాచారం. అందులో మరేవ్వరు క్రాస్ చెక్ చేయాల్సిన పని కూడా లేదు. అంత కాన్ఫిడెంట్ గా బుచ్చిబాబు ప్రధమార్ధం రెడీ చేసి పెట్టాడు.అలాగే సెకాండాఫ్ కి సంబంధించిన నిర్మాణ పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి.

# మనశంకరవరప్రసాద్... తొలిరోజు 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడించింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు.

